సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 24 జూలై 2024 పేజీలు 11

# డెంగ్యూ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



## -రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్న్యూస్: శాసనసభ సమావేశాల్లోపు హైదరాబాద్ నగరంలో నెలకున్న సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి గారితో,నగర అభివృద్ధిపై పలు నియోజకవర్గాల్లో నెలకున్న సమస్యలపై,బడ్జెట్‌లో నగరానికి కావల్సిన అవసరాలపై రాష్ట్ర జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర ఏమ్మెల్యేలు గణేష్,కాలేరు వేంకటేష్, ముఠా గోపాల్, మజ్లీస్ పార్టీ ఏమ్మెల్యేలు ముబీన్,కౌసర్‌మోహియుద్దీన్,అబ్లుల్లా బలాల,మాజీద్ హుస్సేన్,జాఫర్ హుస్సేన్, ఏమ్మెల్సీలు బలమూరి వెంకట్,ప్రభాకర్‌రావు,మీర్జా రియాజ్ ఉల్ హుస్సేన్,ఎం.డి.మీర్జా బేగ్ తదితరులు పాల్గొన్నారు. శాసన సభ బడ్జెట్ సమావేశాల్లోపు రాజకీయాలకు అతీతంగా నగర ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలతోకలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారితోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కగారినికలిస నగర అభివృద్ధికి కావల్సిన అవసరాలు,పెండింగ్ బిల్లులు, నగరంలో జరుగుతున్న ఎస్.ఆర్.డి.పి.,ఎస్.ఎన్.డి.పి. పనుల పురోగతి తదితర అంశాలపై విజ్ఞప్తి చేయాలని సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. నగరంలో డెంగ్యూ కేసులు రాకుండా వైద్యాధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని,నీళ్లు,నిల్వ ఉండకుండా బల్దియా ,జలమండలి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నగరాన్ని డ్రగ్స్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి గారి ఆదేశాలమేరకు అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని, కొన్ని మెడికల్ షాపుల్లో డ్రగ్స్ సంబంధిత ఔషధాలు బయటపడుతున్నాయని ఏమ్మెల్యేల ఫిర్యాదుతో ఆలాంటివి ఏం ఉన్న తక్షణమే సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్‌పై తీసుకున్న చర్యలు లా అండ్ ఆర్డర్‌పై హైదరాబాద్ సి.పి. శ్రీనివాస్‌రెడ్డిని అడిగితెలుసుకున్నారు. నగరంలో గురుకులాలు,ప్రభుత్వ హాస్టళ్లు,స్కూళ్లు తదితర వాటిపై ఏమ్మెల్యేలు ,అధికారులు తనిఖీ చేపట్టాలని ఆయన కోరారు. అప్పుడే విద్యార్థులకు ఒక భరోసా ఇవ్వగలమని,నగరంలో స్కూల్‌లలో ఉన్న పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. పాఠశాలలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని,హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగర ఏమ్మెల్యేలు నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటిపై వెంటనే అధికారులతో మాట్లాడి అక్కడ తీసుకోవల్సిన చర్యలపై ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి,బల్దియా కమీషనర్ అమ్రాపాలి కాట,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,జలమండలి ఎం.డి. ఆశోక్‌రెడ్డి,సిడిపిసిఎల్ ఎం.డి.ముస్తఫా, అడిషనల్ సి.పి. విక్రమ్ సింగ్ మాన్,ఆడిషనల్ ట్రాఫిక్ సి.పి. పి. విశ్వ ప్రసాద్,సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆక్షయ్ యాదవ్‌తోపాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు పరిశుభ్రంగా ఉంచాలి

## జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య నిర్వహణ పనులు అత్యంత పకడ్బందీగా జరగాలని వీటిపై ఎటువంటి నిర్లక్ష్యం తగదని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. జోన్ పరిధిలోని ప్రతి అండర్ పాస్, ఫ్లై ఓవర్‌పైనా ప్రతి నిత్యం స్వీపింగ్ ప్రక్రియను చేపట్టాలన్నారు. జోన్ పరిధిలోని ఖాజాగూడ, రాయదుర్గం, శిల్పావ్యాలీ, టెలికం నగర్, ఇందిరానగర్,రోలింగ్ హిల్స్?, ప్రశాంత్‌నగర్, మస్జీద్ బండ సహా పలు ఇతర ప్రాంతాలలో మంగళవారం ఉదయం పారిశుద్ధ్య పనులను జడ్సీ ఉపేందర్‌రెడ్డి తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులను స్వీపింగ్ చేసిన వెంటనే పోగయ్యే చెత్తను తొలగించాలని , ఎట్టి పరిస్థితులలో రహదారులపై వదిలివేయవద్దన్నారు. రహదారులకు ఇరువైపులా పేరుకునే ఇసుకను నిత్యం తొలగించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపట్టే పనులను వైద్యాధికారులు పర్యవేక్షించాలని, ఎక్కువ సమయం కేటాయించి పరిధి అంతా పర్యటించాలని జడ్సీ ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో రహదారులపై నీరు నిలడకుండా చర్యలు తీసుకోవాలని ,అనుబంధ విభాగాలకు సమాచారం అందించాలన్నారు. ఐటీ పరిశ్రమలకు వేదికగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌ను పరిశుభ్రతలో ప్రథమ స్థానంలో నిలిపేలా సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేసారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్ ఉన్నారు.

# అమ్మ వారి కటాక్షంతోనే సుఖ సంతోషాలు

## డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఆశాడ మాసం బోనాల సందర్భంగా మంగళవారం జీహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం లోని కట్ట మైసమ్మ అమ్మ వారి ఆలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిండు మనసుతో కోరుకున్న జీహెచ్‌ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసి రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ నేత మోతె శోభన్ రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా వేదపండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

# పచ్చదనం పెంపొందించాలి.. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

## ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే పచ్చదనాన్ని పెంపొందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో చెట్లను నాటి సంరక్షిస్తే పచ్చదనం పెంపొందుతుందని, ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. మంగళవారం 132 జీడిమెట్ల డివిజన్ ప్రసూన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.నాగేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు, సిద్ధార్థ స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచే పాఠశాల స్థాయిలో పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, విజయ హరీష్, కాలే గణేష్, సంజీవ్, ప్రసూన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి సిద్దులు గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సాగర్ రెడ్డి, సుబ్బారావు, జి. రమేష్, సత్యనారాయణ, నారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హుడా కాలనీ శ్రీ పోచమ్మదేవాలయంలో ఘనంగా చండీ హోమం – అన్నదానం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం హుడా కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం వెంకటరమణ ఆచార్యులు వారి సౌజన్యంతో చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు పెద్ద ఎత్తున హాజరై హోమంలో పాల్గొన్నారు. చండీ హోమాన్ని పురస్కరించుకొని బబితా శంకర్‌యాదవ్ వారి చే అన్నదానం కార్యక్రమం జరిగింది. హోమం కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనస్థలిపురం హుడా కాలనీలో నెలకొన్న శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో కాలనీ వాసులు, ఆలయ కమిటి వారు నిరంతరంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ప్రతి మంగళవారం, శుక్రవారాలలో భక్తుల కోరిక మేరకు ప్రత్యేక హోమా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావడం సంతోష దాయకమన్నారు. మంచి సమాజ నిర్మాణం కోసం జరిగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గాండ్ల ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శి సతీష్‌గుప్తా, మహిళా నాయకురాలు లతాఆనంద్‌రాజ్, అమ్మ వారి భక్తులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి



ఆల్వాల్,మేజర్ న్యూస్ : వైద్య చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయ్స్ నిధినుండి సహాయాన్ని ఆర్థిస్తూ ధరకాస్తూ చేసుకున్న వారికి మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలసి క్యాంపు కార్యాలయం లో లబ్ది దారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.నేరెడ్మెట్ డివిజన్ కు చెందిన జనార్ధన్ రావు కు 1,10,000/–వేలు, ఆల్వాల్ డివిజన్ కు చెందిన గోవిందా రాజు కు రూపాయలు 1,75,000/–భాగ్యలక్ష్మి కీ రూపాయలు 1,75,000/– వేలు., వెంకటాపురం మచ్చబోల్లారం కు చెందిన వెంకటేష్ కు రూపాయలు 1,75,000/–వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో డోలి రమేష్, ఉష, సంతోష్ గుప్తా,మల్లేష్ గౌడ్, శైలెందర్ పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణపై అధికారులకు చిత్తశుద్ధి లేదు : బిజెపి నేత ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెరువుల పరిరక్షణపై అధికారులకు చిత్తశుద్ధి లేదని బిజెపి నేత ఆకుల సతీష్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ పరిధిలో పది చెరువుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణ రిటైర్ అయి 10 సంవత్సరాలు గడుస్తున్న నిబంధనలకు వీరుద్ధంగా ఏఈ గా రామారావు కొనసాగించడం వల్లనే చెరువుల పరిరక్షణ పట్ల చిత్తశుద్ధి లేదని, తక్షణమే నూతన ఏఈని నియమించాలని డిమాండ్ చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో పది చెరువుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు జరుగుతున్న లింగం చెరువు, చిన్న బంధం కుంట, పంతులు కుంట, మహబూబ్ కుంట, పెద్ద చెరువు, బంధం కుంట, చింతలచెరువు, మధ్యల చెరువు, కాలమనకుంట, వడ్డవానికుంట వాటిలో గతంలో మూడు చెరువులకు ఫెన్సింగ్ వేసిన కూడా కబ్జా చేస్తున్నారని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు తుతూ మంత్రంగానే చర్యలు తీసుకుంటున్నారని, దానికి నిదర్శనమే ఈరోజు ఏ చెరువులో చూసిన ఆక్రమణలు తప్ప చెరువు పరిరక్షణ కనిపించడం లేదని అన్నారు. కుత్బుల్లాపూర్ పరిధిలో చెరువుల నందు ఆక్రమణలు ఏదేచ్ఛగా జరగడానికి కారణం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్మని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం రిటైర్ ఇరిగేషన్ ఏఈని మార్చి ప్రభుత్వ ఉద్యోగి నియమించాలని, తక్షణమే 10 చెరువుల పరిరక్షణకు సర్వే చేసి, ఫైనల్ నోటిఫికేషన్ తో





హెచ్ఎండిఏ సైట్లో మ్యాప్స్ అప్లోడ్ చేయడమే కాకుండా, ఎఫ్ టి ఎల్ పాయింట్ నందు పిల్లర్ ను మున్సిపల్ అధికారుల సహకారంతో వేయించాలని అలాగే ఇరిగేషన్ నాళాల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, మురళి ,అరుణ్ రావు, మాధవరావు, ముకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డుకు 40 కోట్ల టీపీటీ బకాయిలు విడుదల చేయాలి

### బకాయిలు చెల్లించకుంటే కోర్టును ఆశ్రయిస్తాను : రామకృష్ణ ఎస్‌సిబి వైస్ ప్రెసిడెంట్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ బీ రాష్ట్ర ప్రభుత్వం నుండి కంటోన్మెంట్ బోర్డుకు రావలసిన 40 కోట్లకు పైగా టీపీటీ బకాయిలను విడుదల చేయాలని బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ డిమాండ్ చేశారు.

కంటోన్మెంట్ బోర్డు కు టీపీటీ నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రామకృష్ణ ఆరోపించారు. తాను గతంలో కోర్టుకు వెళ్ళడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం టీపీటీ బకాయిలు చెల్లించిందని, కానీ తిరిగి అలసత్వాన్ని ప్రదర్శించిన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నెలలుగా బకాయిల చెల్లింపులు ఆపివేశారని మండిపడ్డారు. కోర్టుకు వెళ్లితే తప్పా బకాయిలు చెల్లించ లేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని పేర్కొంటూ, తమకు న్యాయంగా రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఫైనాన్స్ సెక్రటరీ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశానని పేర్కొన్నారు.పాత పద్ధతిలోనే కంటోన్మెంట్ బోర్డు కు రిజిస్ట్రేషన్ చార్జీలు జమ అయ్యేలా చూడాలని వెల్లడిస్తూ బకాయిలు విడుదల చేయకుంటే మరోసారి కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

## చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన వీఆర్ఓ జాక్ ప్రతినిధి బృందం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జాక్ అధ్యక్షులు గోల్కొండ సతీష్ ప్రతినిధి బృందం మంగళవారం చెన్నూరు ఏమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాద పూర్వకంగాకల్సి వి.ఆర్.ఓ.లు ఏదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. రాష్ట్రంలో వి.ఆర్.ఓ. వ్యవస్థను అప్పటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం రద్దు చేయడంవల్ల గ్రామ,మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో రైతులు,ప్రజలు ఎన్నో ఇబ్బందులకు ఆనేక ప్రభుత్వ భూముల పరిరక్షణలేని కారణంగా విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురై ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లుతుందని వారు వివరించారు. వి.ఆర్.ఓ.ల వ్యవస్థ రద్దు కారణంగా తమ సర్వీసు,పదోన్నతులు,మానిటరి బెనిఫిట్స్‌కు దూరమై,మానసిక ఒత్తిడికి గురిఅవుతున్నారని వారు వివరించారు. అశాస్త్రీయ పాలన,రాష్ట్ర దోపిడికి విముక్తి జరగాలని ఆకాంక్షించి కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి రావాలని ఉద్యోగుల వంతు కృషి చేశామని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం శాసనసభ సమావేశంలో వి.ఆర్.ఓ.ల సమస్యలతోపాటు గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారి,లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని శాసనసభలో ప్రస్తావన తీసుకువచ్చి,గౌరవ ముఖ్యమంత్రి ,సంబంధిత రెవెన్యూ శాఖ మంత్రివర్యులు ఒప్పించి,రద్దయిన వి.ఆర్.ఓ.లకు న్యాయంచేసేవిధంగా రెవెన్యూ శాఖలోకిక వారి సర్వీసులను బదిలీచేసి తగిన న్యాయం చేయాలన్నారు. వి.ఆర్.ఓ.ల సమస్యలను అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రస్తావనను తీసుకువచ్చి,తమను తిరిగి తమ మాతృ సంస్థ అయిన రెవెన్యూ విభాగంలోకి తీసుకుని,తమకు తగిన న్యాయం చేసేందుకు తగిన చొరవ తీసుకోవాలని వారు విన్నవించారు. గడ్డం వివేక్ వెంకటస్వామినికల్సిన వారిలో జాక్ చైర్మన్ గోల్కొండ సతీష్, అదనపు సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్, వైస్ చైర్మన్ చింతల మురళి,,క్యాదరి ప్రతిభ,జిల్లా జే.ఏ.సి. కోశాధికారి శేఖర్‌లు ఉన్నారు.

## పెండింగ్ పనుల పరిష్కరించేందుకు కౌకూరు వివిధ కాలనీలలో కార్పొరేటర్ పర్యటన



ఆల్వాల్, మేజర్ న్యూస్ : అనేక సమస్యల కారణంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల కోసం రెసిడెంట్స్ సంక్షేమ సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు కార్పొరేటర్ కౌకూరును సందర్శించి వివిధ కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు. ఇటీవల వచ్చిన వీధిలైట్లు, రోడ్లు, ఎవెన్యూ ప్లాంటేషన్ తదితర కొత్త కాలనీల్లో డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్యలపై నిర్వాసితులు అభ్యర్థించారు. ప్రతిపాదనలు సమర్పించి పనుల మంజూరుకు అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

కాంగ్రెస్ బృందం శ్రీ సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, మల్లికార్జున్, లడ్డూ, శ్రీనివాస్, కవిత, సంజీవ, పప్పుభాయి, వీవీఆర్, శివరాజ్, గౌతం, శంకుంతల నాయుడు, వెంకటేశ్, బాబు అన్న, రూపేందర్‌రెడ్డి, సాయి, విష్ణు, ఆంజనేలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పక్కా రాజకీయ బడ్జెట్ : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పేద, మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరేలా లేదని, పక్కా రాజకీయ కోణంలోనే బడ్జెట్ కేటాయింపులు జరిగాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల ప్రస్తావన లేకపోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని, ఇద్దరు మంత్రులు ఉన్నారు అయిన తెలంగాణకు దక్కింది ఏం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎంపీలు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, బడ్జెట్ లో తెలంగాణకు కేంద్రం ఇచ్చింది గుండు సున్నా అని అన్నారు. విశ్వ నగరంగా పేరు గాంచిన హైదరాబాద్ కు బడ్జెట్ లో ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బడ్జెట్ లో చిన్న చూపు చూసారని అన్నారు. కేంద్రం ఫెడరల్ వ్యవస్థకి తూట్లు పొడుస్తోందని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా తేట తెల్లం అయిందని అన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ ఎన్.వి. రెడ్డి అనారోగ్యంతో మృతి

- నివాళులు అర్పించిన ప్రముఖులు, జర్ణలిస్టులు
- సాహెబ్‌నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు



సీనియర్ జర్ణలిస్ట్ ఎన్.వి.రెడ్డి ఫైల్ ఫోటో..

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సీనియర్ జర్ణలిస్ట్, వనస్థలిపురంలో సుధీర్ఘకాలంగా పని చేసిన పాత్రికేయులు ఎన్.వి. రెడ్డి, (ఎన్. వెంకటేశ్వర్‌రెడ్డి) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. గత 22 సంవత్సరాల క్రితం విజేత దినపత్రికలో మేనేజర్‌గా పని చేసి 2003 నుంచి వనస్థలిపురం లో ప్రజా శక్తి విలేకరిగా సుధీర్ఘకాలం పని చేసిన ఆయన గత పది సంవత్సరాల క్రితం ఇక్కడ నుంచి విజయవాడకు వెళ్లి అక్కడ డా. మంతెన సత్యనారాయణ ఆశ్రమంలో చేరి అక్కడ మంతెన ఆరోగ్య సూత్రాల మ్యాగజిన్‌ను తీసుకురావడానికి ప్రయత్నాలు జరిపినప్పటికి కొన్ని కారణాల మూలంగా అది ముందుకు సాగలేదు. తదనంతరం వయస్సు పెరగడంతో తన స్వంత ప్రాంతమైన నంద్యాలకు వెళ్లి అక్కడే కొంత కాలంగా ఉన్నారు. కొద్ది రోజుల క్రితం తన ఇంట్లో బాత్ రూమ్‌లో జారి పడి గాయపడిన ఎన్.వి. రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత రెండు రోజుల క్రితం ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు నంద్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు మంగళవారం ఉదయం మృతి చెందారు. బందువులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో వారి కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఎన్‌రెడ్డి మృతదేహాన్ని హైదరాబాద్ నగరంలోని వనస్థలిపురం తీసుకువచ్చి సాహెబ్‌నగర్ స్మశాన వాటికిలో దహన సంస్కారాలు పూర్తి చేశారు.

## శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో శాకాంబరిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆషాఢ మాసం సందర్భంగా మంగళవారం రోజున మధురానగర్ కాలనీ, పార్సిగుట్ట లో వెలసిన శ్రీశ్రీశ్రీబంగారు మైసమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారు శ్రీ శాకాంబరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా విద్యుత్ దీపాలను అలంకరిస్తున్న అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వచ్చే ఆదివారం బోనాల కోసం విద్యుత్ దీపాలను అలంకరిస్తున్న అధికారులు ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక బీఆర్ఎస్ నాయకులు మందా జగన్ పాల్గొన్నారు.

## బోనమెత్తిన నిజాం కళాశాల ఉద్యోగులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిజాం కళాశాలలో మంగళవారం అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ నిర్వహించారు. కళాశాలలోని అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. ప్రిన్సిపల్ ఆఫీసు నుంచి అమ్మవారి ఆలయం వరకు మహిళా ఉద్యోగులు బోనాలతో ర్యాలీగా అమ్మవారి టెంపుల్ వరకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఓ ఎస్ డి టు విసి ప్రొఫెసర్ బి .రెడ్యానాయక్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .బీమా , వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి . ఉపేందర్ రెడ్డి, స్థానిక గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ సురేఖ, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ బోయ కుమార్, డాక్టర్ హేమలత, కేర్ టేకర్ ఎల్ నవీన్, ప్రోగ్రామర్ యాదగిరి, రమేష్, నరసింహ, మహాలక్ష్మి, రాజేశ్వరి, శారద, లలిత, లక్ష్మి, పద్మ, లావణ్య, తదితర ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పక్షాన రాష్ట్రంలో ఘనంగా దశాబ్ది ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు : మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన దశాబ్ది ఆషాడ మాస బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం ఆయన సికింద్రాబాద్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన రంగం (భవిష్యవాణి) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూలై,7వ తేదిన గోల్కొండలోని శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించినప్పటినుంచి బల్కంపేట ఏల్లమ్మ అమ్మవారి కళ్యాణం,ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు,రంగం, అంబారి కార్యక్రమాలతోపాటు ఈనెల 28వ తేదిన లాల్ దర్వాజా బోనాలలు అనంతరం ఆగస్టు,4వ తేదిన చివరి బోనాలు గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి దేవాలయంలో ముగుస్తాయన్నారు. బోనాల ఉత్సవాలకోసం దేవాలయ కమిటీవారికి అందజేసే చెక్కులను ఏమాత్రం పెండింగ్‌లో ఉంచకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ బోనాల వేడుకలు దిగ్విజయంగా కొనసాగించడంలో ఆర్.అండ్ బి.,పోలీస్, రెవెన్యూ,దేవాదాయ శాఖ,మెట్రో వాటర్ వర్క్స్,హెచ్.ఎం.డి.ఏ.,బల్దియా,జిల్లా అధికార యంత్రాంగం అందరు సమిష్టిగా పనిచేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్,కమీషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి,నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి,పోలీస్,రెవెన్యూ,దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వికలాంగ పిల్లలకు మెరుగైన భవిష్యత్తుకు కార్పొరేట్ సంస్థలు కృషి చేయాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃవికలాంగ పిల్లల సుస్థిరమైన భవిష్యత్తును నిర్మించేందుకు కార్పొరేట్ సంస్థలు సామాజీక బాధ్యతగా తీసుకుని తమవంతు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం గన్‌ఫౌండ్రిలోని ఆలియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ నిర్మాణ సంస్థ, బోష్ ఆధ్వర్యంలో పునరుద్ధరించబడిన భవిత కేంద్రంను గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌తోకల్సి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, టిఎస్ఐజి బోష్ సీనియర్ లీడర్స్ అంజద్‌ఖాన్ పఠాన్,కార్పొరేటర్ సురేఖ,డిప్యూటీ ఈ.ఓ. బానోతు వేంకటేశ్వర్లు,డిప్యూటీ ఐఓస్ విశ్వనాథ్ గుప్తా,నాంపల్లి తహసిల్దార్ ఎం.ప్రేమ్‌కుమార్, సి.ఎస్.ఆర్.కమిటీ సెక్రెటరి శిల్పా దేవధర్,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో ఘనంగా ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్స్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం సాయంత్రం ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ టైగర్స్ కుంగ్ ఫూ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ ఘనంగా జరిగింది. ఈ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వాహకులు ఎం. కన్నన్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ టోర్నమెంట్‌లో ప్రధానంగా మాస్టర్స్ ఐదేళ్ళనుంచి 60 ఏళ్ళలోపు ఆటగాళ్లు పాల్గొనికరాటే,కుంగ్ ఫూ,తైక్వాండో స్టయిల్స్‌లో ఆటగాళ్లు తమ ప్రతిభను కనబర్చి,గోల్డ్,సిల్వర్ మెడల్స్‌ను అందుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో సీనియర్ మాస్టర్స్ కట్టా,వెపన్ కట్టా మూమెంట్ ప్రదర్శనను ఎంతో చక్కగా ప్రదర్శించినందుకుగాను 12 మందికి గోల్డ్ మెడల్స్‌ను అందుకున్నారు. గోల్డ్ మెడల్‌ను అందుకున్న వారిలో ఎస్. దుర్గారావు,సీనియర్ సిఫు డా. జి. అజీత్,వి. గోవింద్ రాజు,పి. జానకి రాములు,పి. రామా,వై. ఉషా రాణి,ఎస్. ఫెరోజ్,కె. సంపత్,గయాజ్ బాషా,కె. మణికన్నన్, జె.మరియమ్మ, జి. అరుణలు ఉన్నారు. అదేవిధంగా సిటీ కాలేజీలోని కులీ కుతుబ్ షా



స్టేడియం స్టూడెంట్లకు మెరుగైన శిక్షణను అందిస్తున్న సీనియర్ సిఫూ డా. జి. అజీత్ ఆధ్వర్యంలో స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ షావోలిన్ నింజా కుంగ్ ఫూ స్టూడెంట్స్,ఫైటింగ్ మూవ్‌మెంట్‌ను ప్రదర్శించారు. ఈ మూమెంట్‌లో పాల్గొన్న కౌశిక్ సింగ్ మొదటి స్థానంలో నిలిచి,గోల్డ్ మెడల్‌ను,జి. దీక్షా వర్ధన్ రెండో స్థానంలో నిలిచి,సిల్వర్ మెడల్‌ను,ఏజ్ కేటగిరిలో శివాన్ష్ ఫైట్ మూవ్‌మెంట్‌లో గోల్డ్ మెడల్‌ను సాధించినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని సీనియర్ సిఫూ డా. జి. అజీత్ తెలిపారు. గతంలో తనవద్ద శిక్షణ పొందిన స్టూడెంట్లు దేశ,విదేశాల్లోకూడ కుంగ్ ఫూ ఆటలో తమ ప్రతిభను కనబర్చి,గోల్డ్ మెడల్స్‌ను సాధించారని ఆయన గుర్తు చేశారు.

## కొత్త ఇన్నోవేషన్‌లను ప్రోత్సాహించే విధంగా 2024 బడ్జెట్‌లో కీలక మైలురాయి

### టీ హబ్ సీఈవో మహంకాళి శ్రీనివాస్ రావు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: "కొత్త ఇన్నోవేషన్‌లను ప్రోత్సాహించే విధంగా 2024 బడ్జెట్‌లో కీలక మైలురాయి పడిందని టీ హబ్ సీఈవో మహంకాళి శ్రీనివాస్ రావు తెలిపారు. ఇండియన్ స్టార్టప్ ఇకో సిస్టమ్‌లో సుస్థిర అభివృద్ధికి ఇది దోహదపడుతుందని, అన్ని రకాల పెట్టుబడిదారులకు విధించే ఏంజెల్ పన్ను రద్దు అనేది ఒక కీలకమైన చర్య అన్నారు. ఇది నూతన ఆవిష్కరణలకు మంచి వాతావరణాన్ని కల్పిస్తుంది,ఈ టాక్స్ రద్దు అనేది స్టార్టప్‌లకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. భారతదేశం గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మారడానికి మార్గం సుగమం చేయడంలో ఇది కీలక అడుగు అని టీ హబ్ సీఈవో మహంకాళి అభిప్రాయపడ్డారు. అంతరిక్ష రంగాన్ని ప్రోత్సహించడానికి అంకితం చేయబడిన ? 1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం మరొక ముందడుగు వేసే ప్రయత్నంగా తెలిపారు.ఈ గణనీయమైన పెట్టుబడి వినూత్న స్టార్టప్‌లు సంచలనాత్మక పరిశోధనలకు మద్దతు ఇవ్వడం ద్వారా అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రోత్సహిస్తుందని వివరించారు.అంతరిక్ష సాంకేతికత రీసెర్చ్‌లో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు దోహద పడుతుందన్నారు. అంతేకాకుండా, ప్రైవేట్ రంగ ఆధారిత పరిశోధన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫండ్ కింద రూ.1 లక్ష కోట్ల ఫైనాన్సింగ్ పూల్‌ను ప్రవేశపెట్టడం ఒక గేమ్-ఛేంజర్ నిర్ణయంగా ఆయన చెప్పారు. ఈ ఫండ్ ప్రాథమిక పరిశోధన ప్రోటోటైప్ అభివృద్ధికి సహాయపడుతుంది, వాణిజ్య-స్థాయి ఆవిష్కరణలను ప్రోత్సహించడం తో పాటుమార్కెట్‌కు అత్యాధునిక పరిష్కారాలను తీసుకు రావడానికి స్టార్టప్‌లను అనుమతిస్తుందని వివరించారు.బడ్జెట్‌లోని కీలక ప్రకటనలు శక్తివంతమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాలు స్టార్టప్‌లకు అవసరమైన వనరులను అందిస్తాయి అభివృద్ధి చెందడానికి,ఆవిష్కరణలు చేయ డానికి భారతదేశ ఆర్థిక వృద్ధి సాంకేతిక పురోగతికి గణనీయంగా దోహదపడతాయని" సీఈవో పేర్కొన్నారు."

NOTICE TO R-3
IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE: AT MAHABUBNAGAR
I.A.No: 1428 of 2022
In
Un.Reg.A.S.No. of 2024
Between:
Dudekula Chand pasha ..Petitioner/Appellant
And
Smt. Karanam Tarabai & others ...Respondents/Respondents
To,
**3. Radha bai D/o Late Kashinath Rao W/o Raghavendra Rao, aged about: 42 years Occ: Household, R/o: Vivekananda Vidya Vihar Temple, Bandlaguda, Hyerabad.**
Whereas the above named petitioner has filed petition against you and others to condone delay of 62 days in filing appeal suit aggrieved by the decree and judgment passed by the Hon'ble Junior Civil Judge, Pargi in O.S.No.83 of 2009, dated 21-11- 2019.
You here by noticed to appear in the above Hon'ble court in person or by a pleader on the **07-08-2024 at 10.30 AM** to answer the petition, failing which the petition will be disposed as per law.
(By the order of the court)
Date: 23-07-2024
**C.RAJENDER KUMAR**
**Advocate**
**"Gora Chamber of Law"**
**Mahabubnagar**
**Cell No. 9396311345**

# గోల్కొండ కోటలో అంగరంగ వైభవంగా సాగిన కల్లు సాక ఘటం బోనం వేడుకలు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, కార్యనిర్వాక అధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ ల ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో 11వ కల్లు సాక ఘటం బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద గౌడ్ , గౌడ హాస్టల్ చైర్మన్ మోతె చక్రవర్తి గౌడ్ లు హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , ఇతర గౌడ నేతలతో కలిసి అమ్మవారికి హారతి పట్టి భక్తిని చాటారు. అనంతరం వారు మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 ఏళ్ల క్రితమే గోల్కొండ కోటలో ఎల్లమ్మ గుడి కట్టించాడని అన్నారు. ఆయన స్వయంగా తాటి చెట్టు ఎక్కి ఎల్లమ్మకు కల్లును సాక పోసేవాడని తెలిపారు. పాపన్న మొదటి బోనం ఇక్కడ నుంచి వెళ్ళినాకనే, హైదరాబాద్ ,ఇతర రాష్ట్రమంతా బోనాల వేడుకలు ప్రారంభమయ్యేవని చెప్పారు. తొలి హిందూ చక్రవర్తిగా పాపన్న ఆషాఢ బోనాలకు ఆద్యుడిగా నిలిచాడని పేర్కొన్నారు. ఈ సంస్కృతిని గౌడ ఐక్య సాధన సమితి గత 11 ఏండ్లుగా కొనసాగిస్తూ, పాపన్న స్ఫూర్తికి వారసులుగా నిలిచారని అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ.. గోల్కొండ కోటను ఏలిన పాపన్న గౌడ్ ఎల్లమ్మ గుడిని ప్రతిష్టించి ప్రజలకు విందు భోజనం ఏర్పాటు చేయడం తమకు ఆదర్శం అన్నారు. పాపన్న వారసులుగా గోల్కొండ కోటపై బోనాలు వేడుకలను ముందుకు తీసుకుపోతామని అన్నారు. గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ నేతలు ఐక్యమత్యంతో 11 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పాపన్న స్ఫూర్తితో రాష్ట్రమంతటా గౌడ సోదరులు కల్లు సాక ఘటం బోనాల వేడుకలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణరావు గౌడ్, గోపా అధ్యక్షుడు బండి సాయన్న గౌడ్, కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, రాష్ట్ర గౌడ్ సంఘాల సమన్వయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిలి వెంకన్న గౌడ్, హైకోర్టు సీనియర్ న్యాయవాది గుండ్రాతి శారదగౌడ్, అఖిల భారతీయ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరల వేములయ్య గౌడ్, జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు మోర్ల ఏడుకొండలు గౌడ్, సర్వాయి పాపన్న మోపు దెబ్బ అధ్యక్షుడు జక్కే వీరస్వామి గౌడ్, గౌడ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు నక్క కృష్ణ గౌడ్, బింగి ఇందిరాగౌడ్, విజయ రాణిగౌడ్, పచ్చిమట్ల మానస గౌడ్, బత్తిని కీర్తి లతా గౌడ్ ,ప్రజ్వల గౌడ్, పొన్నం నారాయణ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, పంజాల నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బి టెట్ కార్యదర్శి పుల్లయ్యను కలిసి అభినందనలు తెలియజేసిన పోస్ట్ లాన్ ప్రెసిడెంట్ ఎం.సైదులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఐఐటి,ఎన్ఐటిలో మొట్ట మొదటిసారిగా ఒకరు సివిల్,ఇద్దరు ఏలక్ట్రికల్ లో జాతీయ స్థాయిలో సీట్లను సాధించడం గురించి ప్రత్యేకంగా సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ దేవసేనా అందుబాటులో లేకపోవడంతో,తాత్కలికంగా ఎస్‌బి టెట్ కార్యదర్శి పుల్లయ్యను మర్యాద పూర్వకంగా పోస్ట్ లాన్ ప్రెసిడెంట్, షెడ్యూల్డ్ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,డిపార్టుమెంట్ లైసెన్ ఆఫీసర్ ఎం. సైదులుకల్సి శుభకాంక్షలు తెలిపారు. కులీ కుతుబ్ షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ చదువుతున్న భూపతి ముంబైలో ఐఐటి సీటును,జె.ఎన్.జి.పి.లో ఈఈఈ.లో చదువుతున్న రమేష్ తమిళనాడులోని తిరుచ్చిలో ఎన్.ఐ.టి.లో సీటును సాధించిన విషయాన్ని కార్యదర్శి పుల్లయ్యకు తెలియజేయడంతో ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేయడమేగాక, ఆ ఇద్దరు విద్యార్థులు భవిష్యత్తులో ఐ.ఏ.ఎస్.లు కావాలని ఆయన దీవించినట్లు సైదులు తెలిపారు. ఆ ఇద్దరు విద్యార్థులకు ఏదైన సహాయం కావాలంటే,తనను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న ఏస్సీ,ఏస్టీకి చెందిన ఇద్దరు విద్యార్థులు ఐఐటి,ఎన్ఐటిలో సీట్లు సాధించడంలో ఎంతో కృషి చేసిన జె.ఎన్.జి.పి. ప్రిన్సిపల్ వినయ్,ఏలక్ట్రికల్ డిపార్టుమెంట్ హెడ్ భారతికి, సిబ్బందికి, పాతబస్తీలోని కులీ కుతుబ్‌షా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం. సైదులు,సివిల్ హెడ్,సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. .

## మల్‌రెడ్డి రాంరెడ్డికి రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్‌రెడ్డిని రంగారెడ్డి జిల్లా కోర్టు సినియర్ బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మల్‌రెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. సీనియర్ రాజకీయ నాయకుడుగా, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యలపరిష్కారం కోసం పని చేసే మల్‌రెడ్డి రాంరెడ్డి నాయకత్వంలో ప్రజలకు మరిన్ని సేవలు అందుతాయని, ముఖ్యంగా న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి రాంరెడ్డి కృషి చేస్తారని ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు.

## ఉజ్జయిని అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మంగళవారం రోజున సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి దర్శించుకున్న సికింద్రాబాద్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్.

## బోనాల పండుగ పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మంగళవారం ఉదయం చిలకలగూడా కట్ట మైసమ్మ, పోచమ్మ, గుడిని సందర్శించి రాబోయే బోనాల పండుగ పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకుడు కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదాం సంతోష్ కుమార్.

## చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకోవాలి

### ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి



హైదరాబాద్ మేజర్ న్యూస్: చంద్రశేఖర్ ఆజాద్ 118వ జయంతి సందర్భంగా, అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో, మంగళవారం హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లో ,ఏఐవైఎఫ్ కార్యాలయం వద్ద చంద్రశేఖర్ అజాద్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. బాలకృష్ణ,నేర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ, దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ ముష్కరుల బానిస సంకెళ్ల నుండి మాతృదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, అతి చిన్న వయసులోనే దేశభక్తిని పెంపొందించుకొని విప్లవ వీర యోధుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదం అందించిన గొప్ప విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. నేడు దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని, దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో విప్లవ యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి దేశానికి స్వతంత్రం సాధిస్తే నేటి పాలకులు దేశాన్ని అంగడి సరుకుగా చేసి దేశంలో ఉన్న అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేసి దేశ సంపదను ప్రైవేట్ పరం చేస్తూ నిరుద్యోగుల సంఖ్యను పెంచుకుంటూ పోతున్నారు.దేశ భవిష్యత్తును మార్చే యువతను పబ్బులు,క్లబ్బులు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు చేసి మద్యం మాదకద్రవ్యాలకు బానిసలు చేస్తున్నారు.అందుకే దేశంలో జరుగుతున్న విధ్వంసకర పాలనకు వ్యతిరేకంగా.. చంద్రశేఖర్ ఆజాద్ పోరాట స్ఫూర్తిని దేశభక్తిని నేటి యువత పునికి పుచ్చుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్,ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్,పి అనిల్ కుమార్, వంశీ, విజయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'యార్లగడ్డ'కు రసమయి- సినారె పురస్కారం...

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః రసమయి వ్యవస్థాపకులు డా.ఎంకే రాము ఆధ్వర్యంలో జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకుని ఏపీ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ డా.సినారె పురస్కారాన్ని ప్రదానం చేసారు. ఈ కార్యక్రమం తెలుగు విశ్వవిద్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగింది. పద్మశ్రీ ప్రొ. కొలకలూరి ఇనాక్, డా.సముద్రాల వేణుగోపాలాచారి, డా.కేవీరమణాచారి అతిథులుగా హాజరయ్యారు. ఎంకే ఆర్ ఆశాలత వ్యాఖ్యానం అందించారు. సురేఖామూర్తి, చింతలపాటి మూర్తి, ఓరుగంటి రాజ్యలక్ష్మి సినారె గీతాలను ఆలపించారు.రసమయి వ్యవస్థాపకులు డా.ఎంకే రాము ,జే.నరసింహారావు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## ప్రభుత్వ ఉద్యోగులందరికి బదిలీలు, పదవీ విరమణలు సర్వ సాధారణమే



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃవల్లబ్ నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్) ఉద్యోగుల బదిలీ ప్రక్రియలో భాగంగా రెడ్‌హిల్స్‌లోని హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు ముజీబ్‌హుస్సేనీ "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరికి బదిలీలు,పదవీ విరమణలు సర్వ సాధారణమేనని,బదిలీవల్ల మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. వల్లబ్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో తనకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించానని, కార్యాలయ సిబ్బంది సహకారంవల్లకూడ సత్వరమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను చేపట్టేవారమని ఆయన చెప్పారు. బదిలీ అయిన సీనియర్ అసిస్టెంట్లందరు తమకు బదిలీ చేసిన కేంద్రాలకు వెళ్ళి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించి,ప్రజలకు మరింత సేవలు అందించి, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను నిలబెట్టెందుకు తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- యువతరం కోసం మరికొన్ని వరాలు ప్రకటిస్తే బాగుండేది
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలోక్ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వరాల జల్లు కురించారని, అదే సమయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌కు సంబందించి దేశ వ్యాప్తంగా చూస్తే మధ్య తరగతి ప్రజలకు భరోసా ఇచ్చే బడ్జెట్ అని, దళితులు, అణగారిన వర్గాలకు శక్తినిచ్చే బడ్జెట్, చిరు వ్యాపారులు, ఎమ్.ఎస్.ఎమ్ ఇ ల అభివృద్ధికి కొత్త బాట వేశారని సంజయ్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మౌళిక తయారీ రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ ఉందన్నారు. నైపుణ్యం అభివృద్ధికి పెద్ద పీట వేశారని, యుతరం కళలు నిర్వహించేలా చేయడమే లక్ష్యంగా మరికిన్ని వరాలు ప్రకటించి ఉంటే బాగుండేదని ఈ సందర్భంగా బడ్జెట్‌పై సంజయ్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సమస్యలపై జోనల్ కమిషనర్‌తో కలిసి డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్ లో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ గారి తో కలిసి స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు సమస్యలపై పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం జోనల్ కమిషనర్ ను కలిసి పలు సమస్యలు వివరించగా స్పందించి ఇవాళ డివిజన్లో పర్యటించారని తెలిపారు. మాధవరం కాలనీ కల్వర్టు అప్రోచ్ రోడ్ , వడ్డేపల్లి ఎంక్లేవ్ దగ్గర సెంట్రల్ మీడియంలో మొక్కలు నాటడం, పలు సిసి రోడ్స్, బోనాల సందర్భంగా చిత్తారమ్మ గుడి లోని పలు పనులు చేపట్టాలని కోరారు. అలాగే వాటర్ స్టాగ్నెంట్ పాయింట్స్ అయినా దీనందు కాలనీ వంతెన, ఈనాడు కాలనీ, వివేకానంద నగర్ కాలనీలోని అనుపమ బ్యాక్ సైడ్ రోడ్డు సందర్శించి అతి త్వరగా పనులు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అలాగే మంజూరైన పనులను కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నమూనాకు ఆదివాసీలు బలిపీఠంగా మారారు

**▶▶ చత్తీస్‌గడ్‌లో ఆపరేషన్ కాగార్‌ను వెంటనే నిలిపివేయాలి**

**▶▶ పౌర హక్కుల నాయకులు, ప్రొఫెసర్ డా. హర గోపాల్ డిమాండ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దండకారణ్యంలో ఆదివాసీలపై అప్రకటిత యుద్ధం కొనసాగుతున్నదని, దీనిని పౌర సమాజం, ప్రజలు ఖండించాలని పౌర హక్కుల నాయకులు, ప్రొ. డాక్టర్ హరగోపాల్ కోరారు. మంగళవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో తెలంగాణ పౌర హక్కుల నేతలు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ మరియు ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక సంయుక్తంగా చత్తీస్గడ్ హత్యాకాండ పై నిర్వహించిన నిజ నిర్ధారణ రిపోర్టును తెలంగాణ పౌర హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణ రావు, అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, సాగర్ లతో కలిసి హరగోపాల్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి ,బూటకు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గత రెండు వందల సంవత్సరాలుగా రాజ్యానికి, ఆదివాసీలకు మధ్య పోరు జరుగుతున్నదని అన్నారు. షెడ్యూల్ 5, ఆదివాసీలకు అడవులపై హక్కులు కల్పించిందన్నారు. వీరి పర్మిషన్ లేకుండా రాజ్యం అడవుల్లోకి పోవద్దనే విషయం గుర్తించాలన్నారు. కార్పొరేట్ అభివృద్ధి నమూనా జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్ లు కూడా కార్పొరేట్ బడ్జెట్లో కానున్నవని ఆందోళన వ్యక్తం చేశారు. 2013 ఫారెస్ట్ రైట్ యాక్ట్, ప్లానింగ్ కమిషన్ కమిటీలు ఉన్న బలప్రయోగంతో ఆదివాసీలపై దాడులు చేస్తున్నారని అన్నారు. మూడోసారి బిజెపి గెలిచాక హోం మంత్రి అమిత్ షా ఆదివాసీలపై అంతిమ యుద్ధం చేస్తామని ప్రకటించారు. దీనికి అనుగుణంగానే ఒక్క నెలలోనే 140 మంది అమాయక ఆదివాసీలను రాజ్యం పొట్టన పెట్టుకున్నదని ఆవేదన చెందారు. చత్తీస్గడ్ లోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతాల్లో అమాయకులపై అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి నిర్బంధాలు సాగిస్తున్నారని తెలిపారు. చట్ట ప్రకారం పోలీసులు నడుచుకోవాలని అన్నారు. ఈ హింస ఆదివాసీలతో ఆగదని రానున్న రోజుల్లో సామాన్య ప్రజలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఆదివాసి హక్కుల ఉల్లంఘన పై పౌర హక్కుల సంఘం ఆందోళన వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు.

# భారతదేశానికి తొలిసారిగా వస్తున్న థామస్ మోర్ యూనివర్సిటీ

**అంతర్జాతీయ విద్యార్థులకు ఆహ్వానం**





హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రఖ్యాత ఉన్నత విద్యా సంస్థ థామస్ మోర్ యూనివర్సిటీ తొలిసారిగా భారతదేశానికి వస్తోంది. ఇక్కడున్న విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్య అవకాశాల కోసం, విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు అందించడానికి ఈ యూనివర్సిటీ ఎంతో ఉత్సాహంగా ఉంది అని స్మార్ట్ అడ్వంచర్స్ ప్రెసిడెంట్ పవన్ శ్రీవాస్తవ. మంగళవారం హైదరబాద్ లోని పార్క్ హయత్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "భారతదేశానికి ఈ అవకాశం తీసుకొచ్చి, థామస్ మోర్ యూనివర్సిటీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వాళ్ల ఈ పర్యటన భారతీయ విద్యార్థులకు విభిన్న, సంపూర్ణ మార్పును అందించే విద్యానుభావాలను అందించాలన్న మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. అంతర్జాతీయంగా అన్ని దేశాలకూ విస్తరించాలని,అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించాలని పెట్టుకున్న తమ లక్ష్యాల సాధనలో భారతదేశ సందర్శన ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుందని తెలిపారు.

థామస్ మోర్ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తంగా విద్యావకాశాలను అందించేందుకు, పెంపొందించడానికి స్మార్ట్ అడ్వెంచర్స్, గెట్2యుని.కామ్‌తో ప్రత్యేకంగా భాగస్వామ్యం కుదుర్చుకుంది. అంతర్జాతీయ విద్యార్థులకు అవకాశాలు, విద్యాపరమైన ఎక్స్ఛేంజిలు, పరిశోధన సహకారం, రెండు దేశాల విద్యార్థులు, అధ్యాపకులకు ప్రయోజనం చేకూర్చే ఉమ్మడి కార్యక్రమాలను సులభతరం చేయడమే ఈ భాగస్వామ్యాల లక్ష్యంగా ఉంటుంది.ఈ యూనివర్సిటీ వివిధ విభాగాలలో అసాధారణ మైన అకడమిక్ ఆఫర్లు, ప్రత్యేక కోర్సులకు ప్రసిద్ది చెందింది. ఇందులో భాగంగా జూలై 24న హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్లో, 25న విజయవాడలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయం స్టెమ్, డేటా అనలిటిక్స్, ఫైనాన్స్, హెల్త్ కేర్ రంగాల్లో ప్రొఫెషనల్ ఎంబీఏ కోర్సులతో పాటు అనేక రకాల కోర్సులను అందిస్తుంది. పబ్లిక్ హెల్త్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ విభాగాల్లో మాస్టర్స్ కోర్సులను అందిస్తున్నారు. అలాగే డేటా సైన్స్‌లో ప్రత్యేకతతో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను అందిస్తారు. అర్హులైన విద్యార్థులను ప్రోత్సహిం చడానికి, మద్దతు ఇవ్వడానికి, థామస్ మోర్ యూనివర్సిటీ తమ విద్యార్థులకు స్కాలర్‌షిప్ లను కూడా అందిస్తోంది. అకడమిక్ ఎక్సలెన్స్, నాయకత్వ సామర్థ్యం,ఆయా రంగాల్లో సానుకూల ప్రభావం చూపాలనే నిబద్ధతను గుర్తించడం ఈ స్కాలర్ షిప్ ల లక్ష్యం.విద్యార్థులు రాణించడా నికి, వారి లక్ష్యాలను సాధించడానికి సమాన అవకాశాలను అందించాలని యూనివర్సిటీ విశ్వసిస్తుంది. ఈ కార్యక్రమంలో థామస్ మోర్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ జోసెఫ్ చిల్లో ఉన్నారు.

# ఆరోగ్య సంరక్షణ రంగానికి ప్రాధాన్యత

**- ఆరోగ్యంపై ప్రభుత్వ నిబద్ధతకు ఈ బడ్జెట్ నిదర్శనం**

**- అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆరోగ్య సంరక్షణ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను పెంపొందించాలన్న ప్రభుత్వ నిబద్ధతకు ఈ బడ్జెట్ నిదర్శనమన్నారు. దశలవారీ తయారీ కింద ఎక్స్-రే ట్యూబ్‌లు, ఫ్లాట్ ప్యానెల్ డిటెక్టర్‌ల కోసం ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)లో మార్పు గొప్ప వ్యూహాత్మక చర్య అన్నారు. ఇది ఖర్చులను తగ్గిస్తుందన్నారు. దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు.క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీల మినహాయింపు ఇచ్చారన్నారు. మూడు క్యాన్సర్ మందులపై ఈ మినహాయింపు కలదన్నారు. ఒక ప్రధాన ఆరోగ్య సవాలుకు చికిత్స సౌలభ్యం, స్థోమతను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన దశ అన్నారు. ఈ చర్య క్యాన్సర్ రోగి ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని తెలిపారు.ఈ మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం ఆరోగ్య రంగానికి రూ.90,171 కోట్లు కేటాయించిందని తెలిపారు. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ వ్యూహాలను అభివృద్ధి చేయడానికి ఈ పెట్టుబడి కీలకమన్నారు. బడ్జెట్‌లో ఇప్పటికే 70 ఏళ్లు పైబడిన వ్యక్తులకు రూ. ఐదు లక్షల వరకు ఆరోగ్య కవరేజీని ప్రకటించిందన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం కీలకమైన ఇన్నోవేషన్ ఫండ్‌ను కూడా ప్రకటించిందని తెలిపారు. ఈ చర్యలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

## ఫిలింనగర్, మారెమ్మ ఎల్లమ్మ ఆలయాలంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి ప్రత్యేక పూజలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ బోనాల పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్, ఫిలింనగర్, మరెమ్మ ఎల్లమ్మ ఆలయాలంలో అమ్మవారికి మొక్కులు చెల్లించి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు %డ% మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గౌతమ్ నగర్ బస్తీలో అధ్యక్షులు వేణు ఆహ్వానం మేరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చింతల మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించేలా అమ్మవారి ఆశీస్సులు కలకాలం కొనసాగాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు ముద్దంగుల శ్రీనివాస్ గారు,బిజెపి నేతలు భోజిరెడ్డి గారు,గడ్డం వెంకటస్వామి గారు నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ప్లాన్ నిధులు వేరే శాఖలకు మళ్లిస్తే. భారీ ఉద్యమం : పబ్బతి శ్రీకృష్ణ



సైఫాబాద్ / మేజర్ న్యూస్ : ఎన్నో పోరాటాల త్యాగం కారంగా సాధించుకున్న ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు సంబంధంలేని రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు మల్లిస్తే రాజకీయ తిరుగుబాటు చేస్తామని, జాతీయ మాల మహానాడు, అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. %ూ౩, ర%, సబ్ ప్లాన్ కోసం ఆదివాసి, దళిత వర్గాలు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న సబ్ ప్లాన్ నిధులను గత ప్రభుత్వం దారిమల్లించి కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిందని. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే రాజకీయంగా వివిధ రూపాల్లో పోరాల ద్వారా ప్రభుత్వానుకి గుణపాఠం చెబుతామని మాల మహానాడుజాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ తీవ్ర స్థాయిలో హెచసారించారు.. ఇప్పటికే ఒక్క రూపాయి ఋణం ఇవ్వకుండా, అసలు నిదులే లేకుండ ఎస్సీ కార్పోరేషన్ దీలా పడిపోయి గత 10సంవత్సరాలనుడి ఏఒక్క దళిత, ఆదివాసిలకు రూపాయి ఋణం ఇచ్చిన పాపన పోలేదని దని ప్రభుత్వం వెంటనే ఎస్సీ కార్పోరేషన్ కు నిధులు విడుదల చేయాలని 2020బి21 నుండి నేటి వరకు ఋణాల సబ్సిడీ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని పబ్బతి కోరారు..

# ఆటో డ్రైవర్ల ఎన్నికల హామీలను కాంగ్రెస్ తక్షణమే నెరవేర్చాలి...

**-ఈనెల 31న ధర్నా చౌక్ లో మహా ధర్నా - ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం డిమాండ్**



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ :ఆటో మీటర్ చార్జీలు పెంచడం, సామాజిక భద్రత కోసం సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయడం, ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సహాయం వంటివి తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టో లో ఆటో డ్రైవర్లు లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం డిమాండ్ చేసారు. హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో మంగళవారం ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో "ఆటో డ్రైవర్ల సమస్యలపై" రాష్ట్ర సదస్సు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. జమలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సునుద్దేశించి బి. వెంకటేశం మాట్లాడుతూ... ఆటోరిక్షా డ్రైవర్లు స్వయం ఉపాధి కార్మికులుగా తక్కువ ఆదాయాలతో పేదరికం మరియు ఆర్థిక అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు గిరికీలు దొరకక పుట గడవడం కష్టమైతుందన్నారు. దీనికి తోడు ఇంధన ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరగడం, రోడ్ టాక్స్ లు, ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసుల జరిమానాలు భరించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అయన అన్నారు. ఆటో కొనుగోలు చేసేందుకు అవసరమైన ఫైనాన్స్‌ను డ్రైవర్లకు రుణం ఇవ్వడానికి ప్రభుత్వ బ్యాంకులు ఇష్టపడడంలేదని, దింతో గత్యంతరం లేని పరిస్థితులలో ప్రైవేట్ ఫైనాన్సియర్ల వద్ద రుణాలు తీసుకుంటే అత్యధిక వడ్డీతో దోపిడీకి గురిచేస్తున్నారని అయన వాపోయారు. ఆటో, క్యాబ్ మీటర్ చార్జీలు పెంచాలని, రవాణారంగా కార్మికుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలనీ, ప్రైవేట్ ఫైనాన్సియర్ల ఆగడాలు అరికట్టాలని, కొత్త ఆటో పేర్మిట్లను జారీచేయాలని, ప్రతి ఆటో కార్మికునికి ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సమయం అందించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకరావాలని, ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31 న హైదరాబాద్ ఇందిరాపార్క్, ధర్నా చౌక్ వద్ద వేలాదిమంది రవాణారంగా కార్మికులతో రాష్ట్ర వ్యాప్త భారీ ధర్నా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి రవాణారంగా కార్మికులు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలనీ బి. వెంకటేశం కోరారు. కె. జమలయ్య మాట్లాడుతూ .. ఆటో డ్రైవర్ల జీవనోపాధి, హక్కుల కోసం జరిగిన అనేక పోరాటాలలో ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ముందంజలో ఉందని అన్నారు. ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర 3 వ మహాసభలు 2024 సెప్టెంబర్, 22 మరియు 23 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రావు, ఎండి. ఇమ్రాన్, కార్యదర్శి సామల భాస్కర్, సహాయ కార్యదర్శి కె. చందు, క్యాబ్స్ యూనియన్ రాష్ట్ర నేతలు బైరగోని రాజు గౌడ్, బి. తిరుమల్లేష్ గౌడ్, ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ రాష్ట్ర నేతలు శ్రీనివాస్, సిహెచ్. జంగయ్య, బిక్షపతి యాదవ్, ఎస్. అశోక్, కృష్ణ మూర్తి, ఒమర్ ఖాన్ పాల్గొన్నారు.



కాప్రా మేజర్ న్యూస్, చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ రోడ్ నెంబర్ వన్ లో డ్రైనేజి ఛాంబర్ ధ్వంసమై మురుగునీరు ఇళ్లలోకి చేరుతుందని కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లారు దీంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సెక్షన్ ఏఈ తో మాట్లాడి డ్రైనేజీ చాంబర్ మరమత్తు పనులను చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీ పై మీద ఉంచే చాంబర్ నాణ్యతగా లేకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి బత్తుల శ్రీకాంత్ యాదవ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన, ఇంధన భద్రతకు ప్రాధాన్యత

**- బడ్జెట్‌పై సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) ప్రెసిడెంట్, సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరీ**



హైదరాబాద్, మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి కల్పన, ఇంధన భద్రతకు ప్రాధాన్యతతో ఆర్థిక వృద్ధికి దోహదపడనుందని సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) ప్రెసిడెంట్, సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరీ తెలిపారు. ప్రపంచ అనిశ్చితులు, ద్రవ్యోల్బణం నేపథ్యంలో యూనియన్ బడ్జెట్ 2024-25 రూపాంతరం చెందిందన్నారు. 11 లక్షల కోట్ల మూలధన వ్యయం ప్రకటన, వివిధ ముఖ్యమైన ప్రాజెక్టులు, కేటాయింపుల ద్వారా భారతదేశ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుందని తెలిపారు. ఇది నిస్సందేహంగా సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రికి డిమాండ్‌ను పెంచుతుందన్నారు. ఈ సందర్భంగా సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) వైస్ ప్రెసిడెంట్, జేఎస్డబ్ల్యు సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్ మాట్లాడుతూ బడ్జెట్ ఒక బలమైన, స్థితిస్థాపక ఆర్థిక వ్యవస్థకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇది సమానమైన, స్థిరమైన వృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉపాధి, నైపుణ్యం, పట్టణాభివృద్ధిపై దాని దృష్టి సమ్మిళిత వృద్ధికి ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. స్కిల్లింగ్, ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్‌లకు ప్రాధాన్యతనిస్తూ.. ప్రధానమంత్రి ప్యాకేజీ, శ్రామిక శక్తి సామర్థ్యాలను మరింత మెరుగుపరచడమే కాకుండా సిమెంట్ రంగంలో కొత్త ఉద్యోగావకాశాలను కూడా సృష్టిస్తుందని తెలిపారు. ఉపాధి కల్పనలో సిమెంట్ పరిశ్రమ ప్రధాన దోహదకారి అన్నారు. సిమెంట్ పరిశ్రమ ఈ బడ్జెట్‌ను స్వాగతిస్తుందన్నారు.



# బిఫార్మసీ విద్యార్థినికి ఓరిజినల్ సర్టిఫికెట్లు ఇప్పించిన హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్



కాప్రా, మేజర్ న్యూస్.. అనారోగ్యం కారణం చేత బిఫార్మసీ కోర్సును మధ్యలోనే వదిలివేసిన సంఘవి అనే విద్యార్థినికి ఓరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్న కళాశాల యజమాన్యం నుంచి హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ మంగళవారం సర్టిఫికెట్లు ఇప్పించారు. వివరాల్లోకి వెళితే దమ్మాయిగూడకు చెందిన మల్లారపు సంఘవి గౌడ్ 2016 సంవత్సరంలో తీగల రామ్ రెడ్డి కళాశాలలో బిఫార్మసీ కోర్సులో చేరింది. మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు రాసిన తరువాత కొన్ని ఆకస్మిక ఆరోగ్య కారణాల చేత చదువు మధ్యలో ఆపి వేసింది. అప్పటి నుంచి ఆమెకు సంబంధించిన ఓరిజినల్ స్టడీ సర్టిఫికెట్లు వెనక్కి తిరిగి ఇవ్వమని సదరు కాలేజీ యాజమాన్యాన్ని కోరారు. ప్రభుత్వం నుండి వారికీ రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదన్న సాకుతో ఓరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు.దీంతో హైకోర్టు న్యాయవాది, వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకర నరేష్ తన స్వంత ఖర్చుతో కాలేజీలపై హైకోర్టులో కేసు వేశారు . దీంతో సదరు కాలేజీ యాజమాన్యం దిగి వచ్చి విద్యార్థినికి మంగళవారం ఓరిజినల్ సర్టిఫికెట్లను అప్పగించారు. ఈ సందర్భంగా విద్యార్థిని సంఘవి ఆనందం వ్యక్తం చేస్తూ సుంకర నరేష్ చేస్తున్న సేవలు ఆదర్శమని కొనియాడారు.

# టీజీఏ సమావేశం..



ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్ : హైదరాబాద్, జూలై 23 సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి మినీ ఆడిటోరియంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(టీజేఏ) 10వ ఆవిర్భావ దినోత్సవం రాష్ట్ర టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ సారథ్యంలో టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు అధ్యక్షతన జరిగింది. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రకాష్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు కేక్ కట్ చేసి టిజేఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. బిజెపి అధికార ప్రతినిధి మాట్లాడుతూ..టీజేఏ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా శుభకాంక్షలు తెలిపారు. జర్నలిస్ట్ యూనియన్ లు సంఘటితంగా ఉంటే సమస్యలను అధిగమించవచ్చున్నారు. జర్నలిస్టులు పార్టీలకు, కులాలకు మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం పాటు పడాలన్నారు. జర్నలిస్ట్ ల సమస్యలను బీజేపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. అనంతరం టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్. ఎఎస్ రావు మాట్లాడుతూ..జర్నలిస్ట్ ల సంక్షేమానికి టీడీపీ చేయూత నిస్తుందన్నారు. టీజేఏ యూనియన్ 10ఏళ్ల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్ట్ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరి పై బాధ్యత ఎక్కువ ఉంటుందని, ఎన్నో వత్తిళు ళ ఉంటాయన్నారు. జాతీయ స్థాయిలో ఉన్న ఎన్ యు జె(ఐ)కి టీజేఏ అనుబంధంగా ఉందని, టీజేఏ యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీజేఏ, ఆంధ్రప్రదేశ్ లో జాప్ యూనియన్ అభివృద్ధికి ఫౌండర్ అయిన ఉప్పల లక్ష్మణ్ కృషి అభినందనీయం అన్నారు. అనంతరం ఎన్ యు జె(ఐ) కార్యదర్శి వి.రాజేందర్ నాథ్ మాట్లాడుతూ..జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం టీజేఏ కృషి అభినందనీయం అన్నారు. జర్నలిస్ట్ రైల్వే రాయితీ పాస్ ల కోసం ఎన్ యు జె(ఐ) తన ప్రయత్నం చేస్తుందన్నారు. రైల్వే రాయితీ పాస్, కోసం ఇటీవలే ఏపీ సంబంధిత కేంద్ర మంత్రికి వినతి పత్రం అందించిన విషయం గుర్తు చేశారు. టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ...జర్నలిస్ట్ లకు రాష్ట్ర ప్రభుత్వం సొసైటీ ల ద్వారా ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, టీజేఏ ద్వారా ఏర్పాటు అయిన మహాత్మ గాంధీ జర్నలిస్ట్ మిచ్వల్లి ఎయిడెడ్ హౌసింగ్ కో ఆపేరేటివ్ సొసైటీ కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ఈసారి టీజేఏ కు అన్ని రాష్ట్ర జర్నలిస్ట్ కమిటీల్లో సభ్యత్వం కోసం సమాచార శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం ఇవ్వగా, సానుకూల స్పందన లభించిందన్నారు. జర్నలిస్ట్ ల సమస్యల పై టీజేఏ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణారావు మాట్లాడుతూ...ఎన్ యు జె(ఐ)కి అనుబంధంగా ఉన్న టీజేఏ రాష్ట్రంలో జర్నలిస్ట్ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తుందన్నారు. త్వరలో టీజేఏ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కొత్త కమిటీలు పూర్తి చేస్తాం అన్నారు. త్వరలో టీజేఏ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తాం అన్నారు. ఎన్ యు జె (ఐ) సభ్యులు దన్నారపు రాజాలింగం మాట్లాడుతూ..జర్నలిస్ట్ ల సంక్షేమం కె9సామ్ టీజేఏ కృషి అభినందనీయం అన్నారు. టీజేఏ అభివృద్ధికి ఫౌండర్ అయిన ఉప్పల లక్ష్మణ్ కృషి అభినందనీయం అన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవ సభలో ప్రముఖ పాత్రికేయులు వాసుదేవరావు, బకార్ మీర్జా, సరితా, యూనియన్ ప్రతినిధులు అబ్దుల్ సత్తార్, సంపత్ , ఖాసీం, ఖాలీళ్ అహమ్మద్, గౌరీ, రాజు, నసీర్ ఖాద్రి, అరిఫ్, ఆసీఫ్, నాగేశ్వర్ రావు, డేవిడ్ జేమ్స్, కుమారస్వామి, యాదయ్య, సురేష్ తో పాటు దాదాపు 150మంది జర్నలిస్టులు, ఉర్దూ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ఆసుపత్రి రోగుల సహాయకులకు అన్నదానం చేసిన డా.ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్)



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టి.ఎన్.జి.వోస్ కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్ ) ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌హిల్స్‌లోని మెహదీ నవాబ్‌జంగ్ ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకులకు టి.ఎన్.జి.వోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్,కొత్తగూడెం అధ్యక్షులు రామారావుల సమక్షంలో సుమారు 600 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమంను ముజీబ్‌హుస్సేనీ నిర్వహించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని,ప్రతి నెల పేదలకు అన్నదానం చేయడం,దేవుడు ముజీబ్‌హుస్సేనీకి ఇచ్చిన గొప్ప వరమన్నారు. ఇంత చక్కటి వాతావరణంలో కీర్తిశేషులైన ముజీబ్‌హుస్సేనీ తల్లిదండ్రుల పేరిట ప్రతి నెల సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, జిల్లా నాయకులు కె.ఆర్.రాజ్‌కుమార్,హరిబాబు,వైదిక్,శ్రీధర్‌నాయుడు,ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,ఆసుపత్రి యూనిట్ ప్రతినిధులు శివకుమార్,శేఖర్,పబ్లిక్ గార్డెన్ అధ్యక్షులు మహ్మద్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠభరిత ఫైనల్‌తో ముగిసిన 'హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్' సీజన్ 2

**-లియో 11 వేదికగా జూన్ 9 నుండి జూలై 21 వరకు పోరాడిన 8 జట్లు -ఫైనల్స్‌లో వారియర్స్ ఎఫ్‌సి 1-0 స్వల్ప ఆధిక్యంతో విజయం**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి ఆధ్వర్యంలోని 'హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్ సీజన్ 2' ఉత్తేజకరమైన సీజన్‌తో ముగించింది. లియో 11 వేదికగా జూన్ 9 నుండి జూలై 21 వరకు ఎనిమిది జట్లు 7-ఎ-సైడ్ ఫార్మాట్‌లో ఉత్కంఠభరితమైన పోటీని కొనసాగించాయి. ఈ సీజన్ స్థానికంగా ఫుట్‌బాల్ ఔత్సాహికులను విశేషంగా ఆకర్షించింది.
మహ్మద్ అమన్ ఆలం ఆధ్వర్యంలోని వారియర్స్ ఎఫ్‌సి ప్రదర్శించిన ఉత్కంఠ పోరుతో ఛాంపియన్‌గా అవతరించడంతో హైదరాబాద్ సూపర్ లీగ్ సబ్ జూనియర్ సీజన్ 2 ఘనంగా ముగిసింది. ఫైనల్స్‌లో వారియర్స్ ఎఫ్‌సి 1-0 స్వల్ప ఆధిక్యంతో తమ విజయాన్ని ఖాయం చేసుకుంది. కషీఫ్ చేసిన నిర్ణయాత్మక గోల్ మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది.
హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ లీగ్ ఉత్కంఠభరితమైన వినోదాన్ని అందించడమే కాకుండా ఫుట్‌బాల్‌లో యువత ఆసక్తి-అభివృద్ధిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా లీగ్ దాని ప్రభావ కార్యక్రమాలలో భాగంగా తెలంగాణలో యువతకు ఫుట్‌బాల్ అవకాశాలను మరింత పెంచడానికి శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సితో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకుంది. ఈ ప్రాంతంలో ఫుట్‌బాల్ యొక్క సమగ్ర అభివృద్ధి, ప్రతిభను పెంపొందించడమే కాకుండా అన్ని స్థాయిలలో క్రీడను ప్రోత్సహించడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ముందుచూపుతో హైదరాబాద్ సూపర్ లీగ్ శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సితో దీర్ఘకాలిక సహకారాన్ని కలిగి ఉంది. హైదరాబాద్ సూపర్ లీగ్ వ్యవస్థాపకుడు, హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ సి. ఈ ఓ అయినటువంటి మొహమ్మద్ ఫైజ్ ఖాన్ ఆధ్వర్యంలో లీగ్‌కు ప్రోత్సాహకరమైన మద్దతు లభించింది. అదనంగా.., శ్రీనిధి డెక్కన్ ఎఫ్‌సి, డెకాథ్లాన్, ఇండియా ఖేలో ఫుట్‌బాల్‌కు చెందిన ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఫుట్‌బాల్ కమ్యూనిటీలో 'హైదరాబాద్ సూపర్ లీగ్' ప్రాముఖ్యత మరింతగా పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో ఉద్యమకారులకు స్థానం కల్పించాలి : తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమకారుల విజ్ఞప్తి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ తొలి ,మలి దశ ఉద్యమకారుల కోసం బడ్జెట్లో కేటాయింపులు జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ సమరయోధుల విస్తృత కమిటీని అధికారికంగా ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు గుర్తింపు పత్రాలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టో హామీలో భాగంగా ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలం తో పాటు నాలుగు గదుల ఇంటిని నిర్మించి ఇవ్వాలనీ, ప్రతి నెల రూ. 30 వేల గౌరవ వేతనాన్ని పెన్షన్ గా ఇవ్వాలని తెలిపారు. ఉచిత బస్సు పాస్, ఆరోగ్య భీమాను రూ. 20 లక్షల వరకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, ఉద్యోగాల భక్తిలో ఉద్యమకారుల కుటుంబాలకు ఐదు శాతం రిజర్వేషన్లు ఉండాలని, ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత వీరికే ఇవ్వాలని కోరారు. అమరవీరుల స్మృతి వనం 100 ఎకరాలలో ఏర్పాటుచేసి ఉద్యమకారుల



ఆకాంక్షలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు సుల్తాన్ యాదగిరి, రంగారెడ్డి ,కే సి ఎస్ ప్రసాద్, రామిరెడ్డి ఎం వెంకటస్వామి, వెంకట్ నారాయణ, యాదగిరి, కాంపెల్లి సాయిలు, కొయ్యడ రాజేష్, కురుమయ్య, చంద్రశేఖర్, ప్రసాద్ ,సుజి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులతో కార్పొరేటర్ పర్యటన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలో నాలుగు స్తంభాలు వంగిపోయి పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు కార్పొరేటర్ సతీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్ ఏడిఈ సూర్య ప్రకాష్, ఏఈ మౌనిక తో కలిసి నేతాజీ కాలనీలలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో పర్యటించారు. అత్యవసర వర్క్ కింద అనుమతి తీసుకొని నాలుగు స్తంభాలు త్వరగా వేయాల్సిందిగా అధికారులను కోరారు. అతి త్వరలో కరెంట్ స్తంభాలు వేస్తామని ఏడిఇ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నేతాజీ కాలనీ ప్రధాన కార్యదర్శి రాంనర్సయ్య, కృష్ణ చారి, స్వామి, ఎల్వి నాయుడు, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, మారెమ్మ దేవాలయంలో విజయ రెడ్డి ప్రత్యేక పూజలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బోనాల పండుగను పురస్కరించుకొని జూబ్లీహిల్స్ డివిజన్ దుర్గా భవాని నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, మారెమ్మ దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ విజయ రెడ్డి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ యాదవ్, బాబా, బస్తీ వాసులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# హై-టెక్ పైప్స్ లిమిటెడ్ త్రైమాసికంలో అత్యధిక అమ్మకాల పరిమాణాన్ని సాధించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ స్టీల్ పైప్స్ కంపెనీలలో ఒకటైన హై-టెక్ పైప్స్ లిమిటెడ్ త్రైమాసికం లో తన చరిత్రలో అత్యధిక అమ్మకాలను సాధించినట్లు ప్రకటించింది. ఈ అద్భుతమైన మైలురాయి శ్రేష్ఠత, ఆవిష్కరణ మరియు కస్టమర్ సంతృప్తి పట్ల కంపెనీ నిబద్ధతకు నిదర్శనం అని సంస్థ ప్రతినిధులు తెలిపారు.
క్యూ 1 లో, హై-టెక్ పైప్స్ గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 1,22,155 ఎం. టి మొత్తం అమ్మకాల పరిమాణంతో 45% గణనీయమైన పెరుగుదలను నమోదు చేసింది మరియు క్యూ టు క్యూ లో 1,07,721 అమ్మకాల పరిమాణంతో పోలిస్తే క్యూ టు క్యూ 13% ఉంది. ఉత్పత్తి శ్రేణుల విస్తరణ, మెరుగైన మార్కెటింగ్ ప్రయత్నాలు మరియు ప్రాసెస్ ఆప్టిమైజేషన్‌లతో సహా కంపెనీ యొక్క వ్యూహాత్మక కార్యక్రమాలకు ఈ ఘనత ఆపాదించబడింది.
కార్యాచరణ పనితీరుపై వ్యాఖ్యానిస్తూ, హైటెక్ పైప్స్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అజయ్ కుమార్ బన్సల్ మాట్లాడుతూ, "ఈ ప్రధాన మైలురాయిని చేరుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము, ఇది మా బృందం యొక్క అంకితభావం మరియు కృషిని ప్రదర్శిస్తుంది. నాణ్యత, కస్టమర్-సెంట్రిక్ విధానం మరియు నిరంతర మెరుగుదలపై మా దృష్టి ఈ రికార్డ్-బ్రేకింగ్ అమ్మకాల పరిమాణాన్ని సాధించడానికి మాకు సహాయపడింది. ఈ జోరు కొనసాగుతుందని, పరిశ్రమలో మా ఎదుగుదలకు మరియు విజయానికి దారితీస్తుందని మేము విశ్వసిస్తున్నాము. ఇంకా, మా అమ్మకాల పరిమాణానికి మా కొత్త తయారీ సౌకర్యం సనంద్ యూనిట్ %××% ఫేజ్ 1, గుజరాత్ అందించిన సహకారంతో మేము చాలా సంతోషిస్తున్నాము.

# యువత, మహిళలు, రైతులకు పెద్దపీట

**- ఈ బడ్జెట్ స్థిరమైన వృద్ధికి సూచిక - పెగా సిస్టమ్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ప్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య**



హైదరాబాద్, మేజర్ న్యూస్:కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో యువత, మహిళలు, రైతులకు పెద్దపీట వేశారని పెగా సిస్టమ్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ప్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య తెలిపారు. ఈ బడ్జెట్ స్థిరమైన వృద్ధికి సూచిక అన్నారు. సామాజిక పురోగతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ కేవలం సంఖ్యలకు సంబంధించినది మాత్రమే కాదని, అభివృద్ధికి వేదికను నిర్దేశించే వ్యక్తుల సామర్థ్యాలకు సంబంధించినదని తెలిపారు. ఉత్పాదకతను పెంచడానికి, మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడటానికి రూపొందించబడిందని వివరించారు. సామాజిక న్యాయం, ఆవిష్కరణలలో పురోగతులు, తదుపరి తరం సంస్కరణలు, ఇతర కీలక ఆర్థిక స్తంభాలలో భారతదేశం స్థిరమైన వృద్ధికి ఈ బడ్జెట్ ఒక బలమైన పునాదిని వేస్తుందన్నారు. పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భారీ పెట్టుబడులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు ఉజ్వల భవిష్యత్తును అందించడం దీని లక్ష్యమన్నారు. కొత్తగా మూడు లక్షల కోట్ల పథకం ప్రవేశపెట్టారన్నారు. ఉన్నత విద్య కోసం రూ. 10 లక్షల రుణాలు ఇవ్వనున్నారని తెలిపారు. 20 లక్షల మంది యువకులకు నైపుణ్యం అభివృద్ధి చేయనున్నారన్నారు. కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్‌లను అందించే ప్రణాళికలు ఉన్నాయన్నారు. విజన్ 2047కి అద్భుతమైన మార్గాన్ని సృష్టించడం ద్వారా యువత నైపుణ్యాభివృద్ధి, శ్రామిక శక్తిలో అగ్రగామిగా భారతదేశాన్ని ప్రపంచ పటంలో ఉంచడానికి ఈ బడ్జెట్‌లో చొరవ చూపబడిందని తెలిపారు.

# బడ్జెట్‌లో క్యాన్సర్ మందులపై కస్టమ్స్ సుంకం మినహాయింపు

**- ఆరోగ్య సంరక్షణపై నిబద్ధతకు నిదర్శనం - క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కే హరి ప్రసాద్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో క్యాన్సర్ మందులను కస్టమ్స్ సుంకం నుంచి మినహాయించారని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కే హరి ప్రసాద్ తెలిపారు. ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. అరుదైన వ్యాధులకు ఉపయోగించే ఆహారాలు, మందులకు కస్టమ్స్ సుంకం మినహాయింపు రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు.
ఇతర జీవనశైలి వ్యాధులకు సంబంధించిన మందులు, వైద్య వినియోగ వస్తువులకు మరిన్ని మినహాయింపుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. ఇది మరింత మందికి ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే హెల్త్‌కేర్ బడ్జెట్ కేటాయింపుల్లో పెరుగుదల అంతంత మాత్రమేనన్నారు. అందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సాధించడానికి ఉన్న అంతరాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఇంకా ఉందన్నారు.

# గీతం స్కాలర్ వివేకానంద రాయంకికి పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వివేకానంద రాయంకి, డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఇంటర్వెల్- వాల్యూడ్ వేరియేషనల్ ప్రోగ్రామింగ్ ప్రాబ్లమ్స్ కు కొన్ని పరిష్కార విధానాల పై అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వివేకానంద సిద్ధాంత వ్యాసం నిర్దిష్ట తరగతి నిరామం, విలువ గల వైవిధ్య సాక్షిక ప్రోగ్రామింగ్ సమస్యలపరిష్కారానికి ఉద్దేశించిన వినూత్న పద్ధతులను అందిస్తుందన్నారు. రాయంకికి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు సైనికుల్లా పనిచేయాలి

▶▶ ఓయూ ఓఎస్డి ప్రొఫెసర్ బి.రెడ్యానాయక్ ▶▶ నిజాం కళాశాలలో యాంటీ డ్రగ్స్ ర్యాలీని నిర్వహించిన విద్యార్థులు




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను, వాడకాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని ఉస్మానియా యూనివర్సిటీ ఓఎస్డి టు విసి ప్రొఫెసర్ బి. రెడ్యా నాయక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నిజాం కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ క్యాంపెయిన్- యాంటీ డ్రగ్ ర్యాలీని విద్యార్థులు నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ బి . రెడ్యానాయక్ హాజరై మాట్లాడుతూ... డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తుల జీవితాలే కాకుండా ఆయా కుటుంబాలు, దేశం.. సమాజం ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ అలవాటు.. అడిక్షన్ గా మారుతుందని డ్రగ్స్ వాడకుండా ఉండడమే కాకుండా డ్రగ్స్ ఎక్కడ కనిపించినా అరికట్టేందుకు విద్యార్థులు తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు ఓ సైనికుల్లా పనిచేయాలని సూచించారు.నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా మాట్లాడుతూ .. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో నిజాం కళాశాల ముందు వరుసలో ఉంటుందని, ఈ క్రమంలోనే విద్యార్థులు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారని వివరించారు. అలాగే ర్యాగింగ్ ను కూడా విద్యార్థుల మధ్య దరిచేరనీయకుండా, సామాజిక రుగ్మతలను నివారించడంలో నిజాం కళాశాల విద్యార్థులు తమ వంతు పాత్రను పోషిస్తున్నారని చెప్పారు.

స్థానిక గన్ ఫౌండ్రి కార్పొరేటర్ సురేఖ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ విద్యాధర్ మాట్లాడుతూ .. డ్రగ్స్ సరఫరా తోపాటు వాడకం అంతర్జాతీయంగా టెర్రరిజాన్ని కూడా తయారు చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి ఉపేందర్ రెడ్డి, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చిన్నాల వెంకటేశ్వర్లు, డాక్టర్ మంజుల, సుదర్శన్ లతోపాటు ఈవో సి కోఆర్డినేటర్ డాక్టర్ దీకొండ తిరుపతి, అకాడమిక్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ కవిత, ఎగ్జామినేషన్ ఎవల్యూషన్ ఆఫీసర్ స్వాతి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ స్రవంతి, ఎన్ సీసీ ఆఫీసర్ నవీన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కుమార్, స్టూడెంట్స్ అడ్వైజర్ మహమ్మద్ అలీ, డిప్లమా కోర్సెస్ కోఆర్డినేటర్ డాక్టర్ భవాని శంకర్, వార్డెన్స్ మార్కండేయ , శశిధర్, సూర్జిత్, మచ్చ రమేష్, ఎగ్జామినేషన్ ఎవల్యూషన్ ఆఫీసర్ స్వాతి, ప్రోగ్రామర్ యాదగిరి, కేర్ టేకర్ ఎల్. నవీన్, తెలంగాణ నవనిర్మాణ సేన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు టి . కె .శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు అసెంబ్లీ నివాళి

▶▶ ప్రజల గుండెల్లో సాయన్న కుటుంబానికి శాశ్వత స్థానం

▶▶ శాసనసభలో సంతాప తీర్మానంపై మాట్లాడిన కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్‌బీ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు సాయన్న కుటుంబం చేసిన సేవలు మరువలేనివని, జనం గుండెల్లో ఆ కుటుంబానికి శాశ్వత స్థానం ఉంటుందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సాయన్న అకాల మరణానికి చింతిస్తూ శాసనసభలో మంగళవారం సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. తీర్మానంపై మాట్లాడుతూ సాయన్న కుటుంబంతో సుదీర్ఘ అనుబంధాన్ని ఎమ్మెల్యే గణేష్ గుర్తుచేసుకున్నారు,లాస్య నందిత సాయన్న మృతిపై సంతాప తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది...ఎమ్మెల్యే శ్రీ గణేష్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు : అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే చట్టరీత్య చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ మండల్ లోని పెట్ బషీరాబాద్ గ్రామంలోని సర్వేనెంబర్ 25/1 25/2 లలో గల ప్రభుత్వ భూములను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, కుత్బుల్లాపూర్ తహసిల్దార్ రెహమాన్ ఖాన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేణుకాదేవితో కలిసి తనిఖీ చేశారు. ప్రభుత్వ స్థలాలు ఏ మేరకు ఉన్నాయి వాటిని ఎలా రక్షించవచ్చు అననే అంశాన్ని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా సర్వే నెంబర్లలో సుమారు 38 ఎకరాలు హెచ్ఎండిఏకు, 7 ఎకరాలు ఆర్జికె కు హౌసింగ్ సొసైటీ కి అప్పగించినట్లు తెలిపారు. హెచ్ఎండిఏ, ఆర్జికె సంస్థలు ప్రభుత్వ స్థలాలను ఆధీనంలోకి తీసుకునే వరకు రెవెన్యూ అధికారులు ఆయా భూములను కాపాడాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు త్వరలోనే రక్షణ కంచెను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన, అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఎవరిని ఉపేక్షించేది లేదని, చట్టరీత్య చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మల్కాజ్ గిరి శ్యాంప్రకాష్ , కుత్బుల్లాపూర్ తహసీల్దారు,రెవెన్యూ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌నే తన ఇంటి పేరుగా మార్చుకొన్న సాయన్న : ఎమ్మెల్యే వివేకానంద




కొంపల్లి మేజర్ న్యూస్ :సాయన్న అంటే కంటోన్మెంట్.. కంటోన్మెంట్ అంటేనే సాయన్న అనే విధంగా కంటోన్మెంట్‌ను ఇంటి పేరుగా మార్చుకొని కంటోన్మెంట్ సాయన్నగా ప్రజలందరి మన్ననలను పొందిన నాయకుడు సాయన్న అని, ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధితో నియోజకవర్గంలో చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా దివంగత ఎమ్మెల్యే, కుమారి లాస్య నందిత మృతికి సంతాపం తెలుపుతూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని 294 నియోజకవర్గాలలోని నాయకులకు సుపరిచితుడు సాయన్న అని అన్నారు. తాను మొట్టమొదటి సారిగా ఎమ్మెల్యేగా (2014) ఎన్నికైనప్పుడు అసెంబ్లీలో ఎటువంటి ప్రశ్నలు అడగాలి, ఎలా విషయాన్ని రాబట్టాలి అనేదానిపై వారిచ్చిన సూచనలు ఎంతో బాగుండేదన్నారు. 2016 లో కవాడిగూడ కార్పొరేటర్ గా గెలిచిన సాయన్న కుమార్తె లాస్య నందిత డివిజన్ ను ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. అయితే సాయన్న మృతితో అనివార్యమైన ఎన్నికలలో వారి కూతురుగా కుమారి లాస్య నందిత బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచారు. ఎన్నికైన నాటినుండి నగరంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను కలిసినపుడు నియోజకవర్గ అభివృద్ధిపై ఆమెకున్న తాపత్రయం కనపడింది. వారి తాపత్రయం, మంచి పేరు సంపాదించాలనే ఆశకు విధి ఇంకొకలా ఆలో చించిందన్నారు. కుమారి లాస్య నందిత ఔటర్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిందనే విషయం ఎంతగానో కలచివేసిందని, ఈ సందర్భంగా లాస్య నందిత ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేస్తున్నామని అన్నారు.

# జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగానే మరణించిన ముగ్గురి ఉద్యోగుల వారసులకు.. వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి ఈ నియామక పత్రాలను మంగళవారం వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ.. కష్టపడి పని చేసి బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ వాసు దేవనాయుడు, పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్,మేజర్ న్యూస్ : దీప్తి శ్రీనగర్ యూ-టర్న్ రోడ్డు వద్ద మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ ట్రాఫిక్ ఎస్ఐలు మల్లేష్,సుభాస్, సిబ్బందితో కలిసి రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తున్న వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ మేరకు దీప్తిశ్రీ నగర్ నుండి రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసినందుకు 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని, మియాపూర్ పీఎస్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ రోడ్డుపై రాంగ్ సైడ్ లో వాహనాలు నడిపి ప్రజలకు హాని కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ దర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ కి చెందిన వీరబొమ్మ ప్రభాకర్ గత కొంత కాలం క్రిందట అనారో గ్యానికి గురువ్వడంతో హాస్పిటల్ బిల్లులు సీఎంఆర్ఎఫ్ కి నమోదు చేయడం జరిగింది. మంగళవారం జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి బాధితుడు వీరబొమ్మ ప్రభాకర్ కుమారుడు శ్రీనివాస్ కి 56,000/- చెక్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రోహిత్, భాస్కర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంతానోత్పత్తి సంరక్షణపై అవగాహన అవసరం



హైదరాబాద్,మేజర్ న్యూస్: సంతోనోత్పత్తి సంరక్షణ (ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్)ను అర్థం చేసుకోవడం అవసరమని కొండాపూర్ అపోలో ఫెర్టిలిటీ డాక్టర్ అవని మన్నం తెలిపారు. సంతానోత్పత్తిని కాపాడు కోవడంలో అం డాలు, శుక్రకణాలు, పిం డాలు లేదా పునరుత్పత్తి కణ జాలంను నిల్వ చేయటం కీలకంగా నిలుస్తుందని, తద్వారా భవిష్యత్తులో జీవసంబంధమైన కుటుంబాన్ని కలిగి ఉండగలరన్నారు. సంతానోత్పత్తి సంరక్షణ ఎవరికి అవసరం?ఆరోగ్య పరిస్థితులు లేదా వ్యాధులు (క్యాన్సర్లైన , రొమ్ము క్యాన్సర్లు, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కీమోథెరపీ అవసరమయ్యే ఆటో ఇమ్యూన్ వ్యాధులు) (వైద్యపరంగా సంరక్షణ సూచించిన ) కారణంగా సంతానోత్పత్తి సమస్యలతో బాధపడే వ్యక్తులలో సంతానోత్పత్తి సంరక్షణ సాధారణం ఎవరైనా వ్యక్తిగత కారణాల (ఎంపిక సంరక్షణ) వల్ల పిల్లలు పుట్టడాన్ని ఆలస్యం చేయాలనుకున్నప్పుడు సంతానోత్పత్తి శక్తిని ఎలా కాపాడుకోవాలి అనేది వివరించారు.క్యాన్సర్ చికిత్స పొందుతున్న వ్యక్తులు, అది పురుషులు లేదా స్త్రీ లు అయినా సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుందన్నారు.సంతానోత్పత్తిని కాపాడుకోవడానికి పురుషులు

స్పెర్మ్ క్రయోప్రెజర్వేషన్: ఇది ఔట్ పేషెంట్ ప్రక్రియ. ఇది స్పెర్మ్ బ్యాంక్‌ను గడ్డకట్టించటం నిల్వ చేయడం చేస్తుందని, నమూనాలు శీతలీకరించటంతో పాటుగా సంవత్సరాలపాటు నిల్వ చేయబడతాయన్నారు.వృషణ కణజాలం శీతలీకరించటం కూడా కొంతమంది పురుషుల వీర్యంలో వీర్యకణాలు ఉండవని, యుక్తవయస్సుకు ముందు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు వృషణ కణజాలాన్ని తొలగిస్తారు స్పెర్మ్ (వీర్యకణాలు) శీతలీకరిస్తారన్నారు.

క్యాన్సర్ చికిత్సకు ముందు మహిళలు తమ సంతానోత్పత్తి సామర్థ్యం ను ఎలా కాపాడుకోవచ్చు?ఎంబ్రియో క్రయోప్రెజర్వేషన్: స్త్రీలు వివాహం చేసుకున్నట్లయితే, ఈ ప్రక్రియలో అండాలను సేకరించటం , వాటిని ఫలదీకరింప జేయటం మరియు వాటిని శీతలీకరించటం వంటివి ఉంటాయి, వాటిని తర్వాత ఉపయోగించుకోవచ్చునన్నారు. పిండాలు గడ్డకట్టే ద్రవీభవన ప్రక్రియలో 90 శాతం వరకు జీవించగలవని పరిశోధనలు చెబుతున్నాయన్నారు.ఎగ్ ఫ్రీజింగ్ (వూసైట్ క్రయోప్రెజర్వేషన్): ఒంటరి మహిళలు అయితే, ఈ ప్రక్రియలో, మీరు మీ ఫలదీకరణం చేయని అండాలను సేకరించటం మరియు శీతలీకరించటం జరుగుతుంది.నేను ఏ వయస్సులో నా అండాలను స్తంభింపజేసుకోవచ్చునన్నారు. : స్త్రీలకు 30 ఏళ్లు వచ్చిన తర్వాత సంతానోత్పత్తి తగ్గడం మొదలవుతుంది, 35 ఏళ్ల తర్వాత మరింత వేగంగా అది తగ్గుతుంది. అండాలను శీతలీకరించటం అనేది కుటుంబాన్ని ప్రారంభించడానికి వేచి ఉండాలని నిర్ణయించుకున్న వారికి ఒక ఆచరణీయమైన ఎంపిక.భద్రత %ౘ% ప్రభావం: అనేక పరిశోధనల తర్వాత, మరింత శాస్త్రీయ పురోగమనాల కారణంగా అండాల శీతలీకరణ అనేది ప్రయోగాత్మకం కాదు, గర్భధారణ రేట్లు అలాగే ప్రసవించిన శిశువుల ఆరోగ్యం వూసైట్ క్రియోప్రెజర్వేషన్ సురక్షితమైన మరియు ఆచరణీయమైన ఎంపికగా నిరూపించబడ్డాయన్నారు.అండాలను స్తంభింపజేయడానికి ఏ వయస్సు మంచిది?

పెరుగుతున్న వయస్సుతో పాటుగా ఊసైట్ సంఖ్య మరియు నాణ్యత క్షీణిస్తుంది, కాబట్టి 20ల చివరి %ౘ% 30ల ప్రారంభంలో ఊసైట్లు నిల్వ జేయడానికి ఉత్తమ వయస్సు.అండాలను శీతలీకరించటం ఐవిఎఫ్ లాగా ఉంటుందా ?

ఐవిఎఫ్ చక్రంలో, అండం స్పెర్మ్ మరియు పిండాలతో కలిపి ఏర్పడుతుంది. అండాల శీతలీకరణ ప్రక్రియ లో అండాలు లేదా ఊసైట్‌లను ఫ్రీజింగ్ ద్రావణంతో కలిపి నిల్వ చేస్తారు.ఊసైట్ శీతలీకరణ ప్రక్రియ తర్వాత ఋతుచక్రం జరుగుతుందా ?

జరుగుతుంది , 2 వారాల ప్రక్రియ తర్వాత ఋతు చక్రం లేదా కాలం తిరిగి వస్తుంది మరియు అండాల శీతలీకరణ ప్రక్రియ ద్వారా ఇది ప్రభావితం కాదు అని చెప్పారు.అండాశయ కణజాలం శీతలీకరించటం ఒక రోగి క్యాన్సర్ చికిత్సను స్వీకరిస్తున్నట్లయితే, మీ అండాశయ కణజాలం తొలగించబడి %ౘ% శీతలీకరించేందుకు మీరు 2 నుండి 6 వారాల వరకు వేచి ఉండలేరు. క్యాన్సర్ చికిత్స పూర్తయిన తర్వాత, రోగి క్యాన్సర్ ను జయిస్తే సర్జన్ కణజాలాన్ని తిరిగి అమరుస్తారు. కణజాలం తన పనితీరును సక్రమంగా చేస్తున్నట్లయితే , గర్భవతి కావచ్చు.అండాశయ మార్పిడి (ఓఫోరోపెక్సీ)ఈ ప్రక్రియ మీ అండాశయాలను రేడియేషన్ చికిత్సల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. మీ సర్జన్ మీ అండాశయాలను మీ పొత్తికడుపు మరియు చికిత్స ప్రాంతం నుంచి తొలగించటం చేస్తారు.సంతానోత్పత్తి పరిరక్షణకు సంబంధించి పిల్లలకు ఏ తరహా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి?చిన్నతనం లో క్యాన్సర్ మరియు ఇతర పరిస్థితులు కూడా పిల్లల భవిష్యత్తు సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతాయి. వృషణ కణజాలం మరియు అండాశయం శీతలీకరణ పిల్లలకు చక్కటి ఎంపికలుగా నిలుస్తాయి, యుక్తవయస్సు వచ్చిన తర్వాత స్పెర్మ్, గుడ్డు అందుబాటులో ఉంటాయి. రేడియేషన్, షీల్డింగ్ మరియు అండాశయ మార్పిడి నుండి చిన్న పిల్లలు ప్రయోజనం పొందవచ్చునన్నారు.మహిళలు తాము గర్భం దాల్చటం ను ప్లాన్ చేసుకుంటే ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ ను ఎంచుకోవచ్చునని చెప్పారు.

## రాఠీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్. బన్సల్ వైర్ ఇండస్ట్రీస్‌కు స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తుల కోసం బిడ్ సొంతం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులైన వైర్ రాడ్‌లు, బిల్లెట్‌లు, ఫ్లాట్‌లలో అగ్రగామిగా ఉన్న రాఠీ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్, డౌన్‌స్ట్రీమ్‌లో అగ్రగామిగా ఉన్న బన్సల్ వైర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులను సరఫరా చేయడానికి కంపెనీకి ఆర్డర్ లభించినట్లు ప్రకటించింది. ఘజియాబాద్‌లోని స్టీల్ మెల్టింగ్ యూనిట్‌ను ప్రభుత్వం “ది ఇండస్ట్రియల్ అండ్ సర్వీస్ సెక్టార్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2004” కింద పయనీర్ యూనిట్‌గా ప్రకటించినట్లు ఇటీవల కంపెనీ ప్రకటించింది. ఉత్తరప్రదేశ్ మరియు దాని ప్రకారం రూ. ప్రభుత్వం నుండి 4.72 కోట్లు విద్యుత్ సుంకం మినహాయింపు వాదనకు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్ వాపసుగా.అంతకుముందు, కంపెనీ 31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరంలో నక్షత్ర ఆదాయాలను నివేదించింది. స్టెయిన్‌లెస్ స్టీల్ ఉత్పత్తులపై దృష్టి సారించి, లీన్ ఖర్చు-నిర్మాణాన్ని కొనసాగిస్తూ సామర్థ్యం మరియు వినియోగ స్థాయిలను పెంచడానికి కంపెనీ తన ప్రణాళికను కూడా ప్రకటించింది. ఫండ్ రైజ్ మరియు డెట్ రిజల్యూషన్ బ్యాలెన్స్ షీట్‌ను బలోపేతం చేసింది మరియు మార్కెట్‌లో వృద్ధికి హెడ్‌రూమ్‌ను ప్రభావితం చేయడానికి కంపెనీని నిలబెట్టింది - రాఠీ సుదీర్ఘ స్టెయిన్‌లెస్ స్టీల్ కోసం ఉత్తర భారతదేశంలో గణనీయమైన మార్కెట్ వాటాను కలిగి ఉంది. కంపెనీ తన విస్తృత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను ప్రభావితం చేయడం మరియు విభిన్న రంగాల శ్రేణిని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఎంబ్రాయిడరీలు, లేస్‌లు, ప్రత్యేకమైన పాలిస్టర్ ఫిలమెంట్ నూలులో అగ్రగామిగా పయనీర్ ఎంబ్రాయిడరీస్ లిమిటెడ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: పయనీర్ ఎంబ్రాయిడరీస్ లిమిటెడ్ ఎంబ్రాయిడరీస్, టార్చాన్/బాబిన్ లేస్‌లు, రాషెల్ లేస్‌లు మరియు ఇతర వస్త్ర ఉపకరణాల తయారీ-ఎగుమతిదారుల్లో అతిపెద్దది. అంతకు ముందు, కంపెనీ 31 మార్చి 2024తో ముగిసిన సంవత్సరంలో బలమైన ఆదాయాలను నివేదించింది. ఆర్థిక సంవత్సరంలో, రెండు వ్యాపారాలు - స్పెషలైజ్డ్ పాలిస్టర్ ఫిలమెంట్ నూలు మరియు ఎంబ్రాయిడరీ మరియు లేస్‌లు - దాదాపు 84% సహకారంతో దాదాపు సమానంగా వృద్ధి చెందాయి. కంపెనీ ఆదాయాలకు. రెండు వ్యాపారాలు కూడా గత సంవత్సరం కంటే మరియు మార్జిన్‌లలో పెరుగుదలను కనబరిచాయి మరియు యొక్క 153.1 మిలియన్ల నుండి ? 263.9 మిలియన్లకు 72% పెరిగింది.

## స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్. గ్రామీణ భారతదేశంలో ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌ను నడిపించే పైసాలో డిజిటల్‌లో వ్యూహాత్మక పెట్టుబడిని ప్రకటించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్. ఒక ప్రముఖ ఎన్.బి.ఎఫ్.సి ప్రత్యామ్నాయ ఆర్థిక సేవలను అందిస్తోంది మరియు అందరికీ ఆర్థిక ప్రాప్యత మరియు వృద్ధిని ప్రోత్సహిస్తుంది, ఎస్.సి. ఎం .ఎల్ ఆర్థిక చేరికను పెంచడానికి అంకితమైన అగ్రగామి ఆర్థిక సేవల సంస్థ అయిన పైసాలో డిజిటల్ లిమిటెడ్‌తో చేతులు కలిపిందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము. గ్రామీణ భారతదేశం. ఈ పెట్టుబడి ఆర్థిక అంతరాన్ని తగ్గించి, వెనుకబడిన ప్రాంతాలలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించే వినూత్న పరిష్కారాలను అప్‌గ్రేడ్ చేయడానికి ఎస్.సి.ఎం.ఎల్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.

ఎస్.సి.ఎం.ఎల్ యొక్క పెట్టుబడి పైసాలో డిజిటల్ దాని పరిధిని మరియు ప్రభావాన్ని విస్తరించేందుకు వీలు కల్పిస్తుంది, మరిన్ని గ్రామీణ సంఘాలకు అవసరమైన ఆర్థిక సేవలకు ప్రాప్యతను అందిస్తుంది. సాంకేతికత మరియు ఆవిష్కరణలలో ఎస్.సి.ఎం.ఎల్ యొక్క నైపుణ్యాన్ని పెంచుతూ, పైసాలో డిజిటల్ తన డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను మెరుగుపరుస్తుంది, అతుకులు లేని మరియు సమర్థవంతమైన సేవా డెలివరీని నిర్ధారిస్తుంది. ఈ సంఘం రుణగ్రహీతలకు మరింత సౌకర్యవంతమైన రుణ ప్రమాణాలతో సహా మరింత లక్ష్య మరియు పోటీ ఉత్పత్తులను సమర్థవంతంగా అందిస్తుంది.

స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్, ఎం.డి. రామ్ గోపాల్ జిందాల్, భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, “గ్రామీణ భారతదేశంలో ఆర్థిక చేరికను ప్రోత్సహించే వారి మిషన్‌లో పైసాలో డిజిటల్ లిమిటెడ్‌తో సహకరించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ పెట్టుబడి మా నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. సానుకూల సామాజిక మరియు ఆర్థిక మార్పులకు దారితీసే ఆర్థిక చేరికలు, అందరినీ కలుపుకొని పోవడంతో పాటు సంపన్నమైన భవిష్యత్తును సృష్టించేందుకు తాము కృషి చేస్తామన్నారు.

## క్రెడిట్ కార్డులతో మూవీ టిక్కెట్‌లపై ఆపర్లే ఆఫర్లు

### - సినీ ప్రియులకు ఈ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: క్రెడిట్ కార్డులతో మూవీ టిక్కెట్‌లపై ఎన్నో ఆఫర్లు కలవని పైసాబజార్ క్రెడిట్ కార్డ్స్ హెడ్ రోహిత్ చిబ్బర్ తెలిపారు. సినీ ప్రియులకు ఈ కార్డులతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. పైసాబజార్ సిఫార్సు చేసే ఈ క్రెడిట్ కార్డులతో.. ఇకపై మూవీకి వెళ్లినప్పుడు ఉత్తేజకరమైన ప్రయోజనాలతో పాటు అధిక మొత్తంలో డబ్బును ఆదా చేసుకోవచ్చని పేర్కొన్నారు. డైరెక్ట్ డిస్కౌంట్, బై వన్ గెట్ వన్ రూపంలో అందించనున్న చలనచిత్ర ప్రయోజనాలతో కూడిన ఉత్తమ క్రెడిట్ కార్డులు కూడా ఉన్నాయన్నారు. అవి పీవీఆర్ ఐనాక్స్ కోటక్ క్రెడిట్ కార్డు, బుక్ మై షో ఆర్బీఎల్ బ్యాంకు ప్లే క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్ మై జోన్ క్రెడిట్ కార్డు, అమెరికన్ ఎక్స్‌ప్రెస్ స్మార్ట్ ఎర్న్ క్రెడిట్ కార్డు, ఐడీఎఫ్సీ ఫస్ట్ వెల్త్ క్రెడిట్ కార్డు, యాక్సిస్ బ్యాంక్ నియో క్రెడిట్ కార్డులు కలవన్నారు. ఈ కార్డులతో అనేక ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. వారాంతంలో టిక్కెట్ల కోసం వేలల్లో ఖర్చు పెట్టే అవస్థలు నుంచి తప్పించుకోవచ్చన్నారు. క్రెడిట్ కార్డులపై సినిమా ప్రయోజనాలు సాధారణంగా జాయినింగ్/యాక్టివేషన్ బెనిఫిట్ ఉంటాయన్నారు. సినిమాల్లో డైరెక్ట్ డిస్కౌంట్, బై వన్ గెట్ వన్ రూపంలో వస్తాయన్నారు. క్రెడిట్ కార్డులను ఎంచుకోవడానికి సినిమాలపై పొదుపు మాత్రమే ప్రమాణం కాకూడదన్నారు. ఇతర ఫీచర్లు మీ ఖర్చు విధానాలతో సరిచూసుకోవాలన్నారు. తద్వారా కార్డు నుంచి గరిష్ట విలువను పొందగలుగుతారని తెలిపారు.

## కార్వాన్ సమస్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన మేజర్ సమస్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ పాల్గొని,కార్వాన్‌లో నెలకున్న ప్రధాన సమస్యలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## సబ్జీ మండి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ102వ వార్షిక బోనాల పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సబ్జిమండిలోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ మహంకాళి దేవాలయం 102 వ వార్షిక బోనాల మహోత్సవంలో భాగంగా ఈరోజు బ్రోచర్ ఆవిష్కరణ మరియు నల్ల పోచమ్మ, మహంకాళి ఆలయ ఘటం ఊరేగింపు వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపు టప్పా చబుత్ర, లోధ్ క్షత్రియ నగర్ మల్లైమెట్ నటరాజ్ నగర్, కుమ్మరవాడి తదితర వీధుల గుండా సాగిన ఘటం ఊరేగింపునకు అన్ని ప్రాంతాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్యాట నందకిషోర్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కుడుముల రాకేష్ కోశాధికారి కట్టా శ్రీనివాస్, సలహాదారులు కట్ట రాజయ్య, సేనాపతి చంద్రశేఖర్, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు, కట్ట శివరాజ్, బుర్ర వేణు కుమార్, కట్ట నర్సింగ్ రావు, అవుశెట్టి. ఎన్. శ్యామ్ సుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర వ్యాప్తంగా సీనియర్ అసిస్టెంట్లను బదిలీ చేసిన రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమిషనర్ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్


డా. జ్యోతి బుద్ధ ప్రసాద్,కమీషనర్,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ

సిటీ బ్యూరో, వేంజర్ న్యూస్:రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న వారిని ఆ శాఖ కమీషనర్ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ బదిలీ ప్రక్రియకు ఈనెల 20వ తేదిన శ్రీకారంచుట్టారు. సీనియర్ అసిస్టెంట్ల బదిలీకి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి......

**జోన్-2 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

ఆదిలాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్లు కె. చంద్రశేఖర్,ఈ.వి. మురళికృష్ణలను నిజామాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ చేశారు. ఆదిలాబాద్ (ఓబి) ఆర్.ఓ.లో ఉన్న సిహెచ్. కవితను,నిజామాబాద్ ఎం.వి. అండ్ (ఎ) కార్యాలయానికి,ఆదిలాబాద్ ఆర్.ఓ.(ఎబి)లో విధులు నిర్వహిస్తున్న బి. సుజాత,నిజామాబాద్ ఆర్.ఓ. (ఎబి)కార్యాలయానికి,ఇదే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్.చంద్రశేఖర్‌ను నిజామాబాద్ (ఒబి)ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ అయ్యారు. నిజామాబాద్ ఆర్.ఓ. (ఎబి) కార్యాలయంలో పనిచేస్తున్న హబీబ్ షేఖ్‌ను,నిజామాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆదిలాబాద్ ఏ.ఆర్.సి.లో విధులు నిర్వహిస్తున్న కె. రవికాంత్‌ను,నిజామాబాద్ డి.ఐ.జి. కార్యాలయంకు, నిర్మల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలోనున్న పి. వెంకటరమణను,బోధన్ ఎస్.ఆర్.ఓ కార్యాలయానికి,కోరుట్ల ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఏ.శ్రీధర్ రాజును, ఎస్.ఆర్.ఓ.నిజామాబాద్ రూరల్‌కు,నిజామాబాద్ (ఓబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఏ.సురేష్‌ను,ఆదిలాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి, నిజామాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలోనున్న జి. శ్రీలతను,ఆదిలాబాద్ ఎం.వి.అండ్ ఆడిట్‌కు,నిజామాబాద్ (ఎబి)ఆర్.ఓ.లో పనిచేస్తున్న పి. వాసుకీని,ఆదిలాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎ.ఆర్.స్వామిదాస్‌ను,నిర్మల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,బోధన్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి. విజయ్‌కృష్ణను,ఆదిలాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలోనున్న బి. ప్రవీణ్‌ను,ఆదిలాబాద్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ ఏ.ఆర్.సి.లో విధులు నిర్వహిస్తున్న బి. ప్రవీణ్‌కుమార్‌ను,ఆదిలాబాద్ ఏ.ఆర్.సి.కి,ఆర్మూర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎం. వేంకటేష్‌ను,కోరుట్ల ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ రూరల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎం. కిరణ్‌కుమార్‌ను,జగిత్యాల ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,నిజామాబాద్ డి.ఐ.జి. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కె.శ్రీనివాస్‌రెడ్డిని,ఆదిలాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ చేశారు.

**జోన్-3 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

కరీంనగర్ ఎం.వి.అండ్ ఏ.కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డి. విజయ్ భాస్కర్‌ను,కరీంనగర్ డి.ఐ.జి. కార్యాలయంకు,కరీంనగర్ రూరల్ ఎస్.ఆర్.ఓ.లో పనిచేస్తున్న ఎం.ఏ.జావిద్‌ను,నర్సాపూర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో,కరీంనగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ తాజుద్దీన్‌ను,సిద్దిపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,కరీంనగర్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్. కిరణ్‌కుమార్‌ను,మెదక్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,కరీంనగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. విజయను,హుజురాబాద్ కార్యాలయానికి,కరీంనగర్ ఎం.వి. అండ్ ఎ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. రాజిరెడ్డిని,కరీంనగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,కరీంనగర్ (ఒబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. అనంత రాణిని,కరీంనగర్ ఎం.వి. అండ్ ఆడిట్‌కు,కరీంనగర్ (ఓబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ ఇబ్రహీం సోహెల్‌ను,తూప్రాన్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హుజురాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న యు. రవీందర్‌ను,కరీంనగర్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,మెదక్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఏ. రఘుపతిని,కరీంనగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,సిద్దిపేట్ రూరల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఆయేషా తబస్సుమ్‌ను,కరీంనగర్ రూరల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,సిద్దిపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్. దివ్యను,కరీంనగర్ (ఒబి)ఆర్.ఓ. కార్యాలయానికి బదిలీ చేశారు.

**జోన్-4 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

ఖమ్మం (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎస్. కిరణ్‌కుమార్‌ను,వరంగల్ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంకు,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎస్.కె. నస్రీన్‌ను,వరంగల్ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంకు, ఖమ్మం (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. కరుణను,వరంగల్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంకు,ఖమ్మం (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. రాంకుమార్‌ను,వరంగల్ డి.ఐ.జి.కార్యాలయానికి,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్. వెంకట్‌లాల్‌ను,వరంగల్ ఫోర్ట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,ఖమ్మం ఎం.వి. అండ్ ఆడిట్‌లో పనిచేస్తున్న పి. హేమలతను,వరంగల్ ఏ.ఆర్.సి. కార్యాలయానికి, కల్లూరు ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న వి. సతీష్‌రెడ్డిని, వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. విజయ్‌ను,వరంగల్ డి.ఐ.జి. కార్యాలయానికి, ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ జానీ పాషను,వరంగల్ ఎం.వి. అండ్ ఆడిట్‌కు,కొత్తగూడెం ఎస్.ఆర్.ఒ.కార్యాలయంలో పనిచేస్తున్న బి. రామకృష్ణను,వరంగల్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి, వైరా ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్.కె.ఖాదీర్‌ను,వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంకు, ఖమ్మం (ఓబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న వి. ప్రశాంతిని,వరంగల్ ఏ.ఆర్.సి.కి,ఖమ్మం (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. కిరణ్‌ను,వరంగల్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంకు, వరంగల్ డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న వి. మురళికృష్ణను,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న పి. స్వర్ణలతను, ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి, వరంగల్ ఎం.వి. అండ్ ఆడిట్ కార్యాలయంలో పనిచేస్తున్న డి. మునీందర్‌ను,ఖమ్మం (ఓబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ ఏ.ఆర్.సి. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జి. జయశ్రీని,ఖమ్మం (ఒబి)ఆర్.ఓ. కార్యాలయానికి, వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న బి. రాజేష్‌ను,కల్లూరు ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె.రాజేష్‌ను,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ (ఎబి)ఆర్.ఓ..కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్.భూపాల్ కర్ణను,ఖమ్మం రూరల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, వరంగల్ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె.ఆర్.సునీల్‌కుమార్‌ను,మధిర ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, వరంగల్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న జి. రంజిత్ రాయ్‌ను, కొత్తగూడెం ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ (ఓబి)ఆర్.ఓ. కార్యాల యంలో పనిచేస్తున్న పి. శ్రీనివాస్‌ను,ఖమ్మం ఏ.ఆర్.సి. కార్యాలయానికి,వరంగల్ ఫోర్ట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న సి. ప్రవీణ్‌కుమార్,ఖమ్మం (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వరంగల్ (ఎబి)ఆర్.ఓ.కార్యాలయంలో పనిచేస్తున్న ఎం. కార్తీక్‌ను, వరంగల్ డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న కె. జ్యోతి లక్ష్మిని,ఖమ్మం ఎం.వి. అండ్ ఆడిట్‌కు బదిలీ అయ్యారు.

**జోన్-5 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

సూర్యాపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వి.శ్రీనివాస్ శర్మను,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నల్గొండ ఎం.వి.అండ్ ఆడిట్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వి. వరప్రసాద్‌ను,కోదాడ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డి.మహేందర్‌రెడ్డిని,నల్గొండ ఎం.వి. అండ్ ఏ. కార్యాలయానికి, నల్గొండ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న డి.శ్రీవాణిని,బీబీనగర్ ఎస్.ఆర్.ఒ. కార్యాలయానికి,మిర్యాలగూడ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏ.ఆజయ్‌ను,భువనగిరి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,బీబీనగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పి.గోపిని,నల్గొండ ఏ.ఆర్.సి. కార్యాలయానికి,దేవరకొండ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కె.వెంకట్‌రెడ్డిని,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,కోదాడ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ షఫీని,మిర్యాలగూడ ఎస్.ఆర్.ఓ.. కార్యాలయానికి,నల్గొండ ఏ.ఆర్.సి. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కె. లింగయ్యను,సూర్యపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,నల్గొండ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ ఖాదర్ పాషను,దేవరకొండ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,భువనగిరి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏ. వేంకటేశ్వర్లును,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,నల్గొండ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జి. అంబేద్కర్ బాబూరావును,యాదగిరిగుట్ట ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,యాదగిరిగుట్ట ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పిఎస్‌హెచ్‌కె. పండరినాథ్‌ను,నల్గొండ (ఓబి) ఆర్.ఓ. కార్యాలయంకు బదిలీ చేశారు.

**జోన్-6 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

వల్లభ్‌నగర్ ఎస్.ఆర్.ఓ.కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్)ను హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,చేవెళ్ళ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జె. విష్ణువర్ధన్ గౌడ్‌ను,సంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,వనస్థలిపురం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఐ.ఏ. రాజ్‌కుమార్‌ను,సంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,శేరిలింగంపల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న వి. శేఖర్‌రెడ్డిని,సంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,శంషాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ మునీర్ సిద్ధిఖీని,సంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,గోల్కొండ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహ్మద్ అన్వర్ ఉల్ హాక్‌ను,రంగారెడ్డి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,గండిపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. విజయకుమారిని,మేడ్చల్ మల్కాజిగిరి ఏ.ఆర్.సి. కార్యాలయానికి, గోల్కొండ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న షేఖ్ జియాఉద్దీన్ అహ్మద్‌ను, సంగారెడ్డి ఎం.వి.అండ్ ఆడిట్‌కు,ఆజంపురా ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఈ. నరేష్‌గౌడ్‌ను, రంగారెడ్డి ఎం.వి. అండ్ ఆడిట్ కార్యాలయానికి,కాప్రా ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఫర్హా అంజుమ్‌ను,హైదరాబాద్ ఎం.వి. అండ్ ఆడిట్‌కు,ఎస్.ఆర్.నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. మదన్‌రాజ్‌ను,మేడ్చల్ మల్కాజిగిరి ఎం.వి. అండ్ ఆడిట్ కార్యాలయానికి,చిక్కడ్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జి. సుశీల్‌రాజ్‌ను,రంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,మారెడ్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. వెంకటరమణను,మేడ్చల్-మల్కాజిగిరి (ఎబి) ఆర్.ఓ.కార్యాలయానికి,బోయిన్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న డి. శ్రీనివాస్‌ను, చేవెళ్ళ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (సౌత్) (ఒబి) ఆర్.ఓ. కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న బి. సందీప్‌కుమార్‌ను,మేడ్చల్-మల్కాజిగిరి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (ఓబి)డి.ఆర్. షఫిఉల్లా ఖాన్‌ను, రంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,రంగారెడ్డి (ఓబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న జి. ప్రవీణ్‌కుమార్‌ను,మేడ్చల్-మల్కాజ్‌గిరి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,ఎల్.బి.నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్. అర్వింద్‌కుమార్‌ను,మారెడ్‌పల్లి ఏ.ఆర్.సి. కార్యాలయంకు,కుత్బుల్లాపూర్ ఎస్.ఆర్.ఓ.కార్యాలయంలో పనిచేస్తున్న డి. సోనీని,రంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,బాలానగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. రమేష్‌కుమార్‌ను,హైదరాబాద్ ఏ.ఆర్.సి. కార్యాలయానికి,సరూర్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఏ.రాధికను, హైదరాబాద్ డి.ఐ.జి. కార్యాలయానికి,ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్. వాణిని,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఐ.జి. కార్యాలయానికి,మల్కాజ్‌గిరి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్. అమర్‌నాథ్‌ను,హెచ్.ఓ.డి.టు రిపోర్ట్ విభాగానికి,చంపాపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్. భాస్కర్‌ను,హైదరాబాద్ సౌత్ (ఎబి) ఆర్.ఓ.కార్యాలయానికి,కూకట్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తు పి. రాము యాదవ్‌ను,హైదరాబాద్ సౌత్ (ఎబి)ఆర్.ఓ. కార్యాలయానికి,ఉప్పల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న సయ్యద్ ఇస్మాయిల్‌ను,గోల్కొండ ఏ.ఆర్.సి. కార్యాలయానికి,నారాపల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఈ. పాండును,రాజేందర్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, కీసర ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె. రవి కిరణ్‌ను,హైదరాబాద్ స్టాంప్ కౌంటర్‌కు,ఫరూఖ్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న బి. నవీన్‌కుమార్‌ను,హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో, మహేశ్వరం ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న సి. అనిల్‌కుమార్‌ను,ఘట్‌కేసర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,శంకర్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న టి. శ్రీలతను,బోయిన్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, చార్మినార్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న అల్లం నర్మదను,గండిపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పెద్ద అంబర్‌పేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న టి. పాండు రంగారెడ్డిని,సికింద్రాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయంకు, రంగారెడ్డి ఎం.వి.అండ్ ఆడిట్ కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ హాజీని,కుత్బుల్లాపూర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,రంగారెడ్డి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఏ. అనిల్‌కుమార్‌ను,దూద్‌బౌలి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (సౌత్) (ఎబి) ఆర్.ఓ.కార్యాలయంలో పనిచేస్తున్న అఫ్జల్ బేగంను,శంషాబాద్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (సౌత్) ఆర్.ఓ. (ఎబి) కార్యాలయంలో పనిచేస్తున్న టి.ఎన్.వి.ఎల్.ఏ.వి. తయారమ్మను,రంగారెడ్డి డి.ఐ.జి. కార్యాలయంకు, మారెడ్‌పల్లి ఏ.ఆర్.సి. కార్యాలయంలో పనిచేస్తున్న ఓ. బాలకృష్ణను,మహేశ్వరం ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (ఎబి)డి.ఆర్. కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.ఏ. ముజీబ్‌ను,వల్లభ్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (సౌత్) ఆర్.ఓ. (ఎబి) కార్యాలయంలో పనిచేస్తున్న జె.గురు సాయి రాజ్‌ను, రంగారెడ్డి (ఓబి)ఆర్.ఓ. కార్యాలయానికి,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న ఎం.కె. రాం భూపాల్‌ను,రంగారెడ్డి డి.ఐ.జి. కార్యాలయానికి,రంగారెడ్డి (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న జి. సూరయ్యను,హైదరాబాద్ డి.ఐ.జి. కార్యాలయంకు,రంగారెడ్డి (ఆర్.అండ్ ఎస్.)డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న పి. శ్రీనివాస్‌రెడ్డిని,చిక్కడపల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ డి.ఆర్. (ఎబి) కార్యాలయంలో పనిచేస్తున్న వి. అనితకుమారిని,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఐ.జి. కార్యాలయానికి,పటన్‌చెరువు (ఎబి)ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న సయ్యద్ నసీరుద్దీన్‌ను,చార్మినార్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (గోల్కొండ )లో పనిచేస్తున్న వి. సునీల్‌కుమార్‌ను,మేడ్చల్-మల్కాజిగిరి (ఓబి) ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (ఆర్. అండ్ ఎస్) డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న డి. శివకుమార్‌ను,వనస్థలిపురం ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, మేడ్చల్-మల్కాజిగిరి ఏ.ఆర్.సి. కార్యాలయంలో పనిచేస్తున్న సాలేహా ఖదీర్‌ను,ఆజంపురా ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,మేడ్చల్ ఎబి ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. వికాస్‌రెడ్డిని,షాద్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,సంగారెడ్డి ఎం.వి. అండ్ ఆడిట్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం. అనితను,కూకట్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, హైదరాబాద్ (ఆర్.అండ్ ఎస్.)డి.ఐ.జి. కార్యాలయంలో పనిచేస్తున్న కె. వినోద్‌కుమార్,కీసర ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న షానవాజ్ సుల్తానాను,ఎల్.బి.నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మీర్ సాబేర్ అలీని,శేరిలింగంపల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి, హైదరాబాద్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఐ.రాకేష్‌ను, ఇబ్రహీంపట్నం ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ స్టాంప్ కౌంటర్ ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న మహ్మద్ మహమూద్‌ను,కాప్రా ఎస్.ఆర్.ఒ. కార్యాలయానికి, మేడ్చల్-మల్కాజిగిరి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న కె.రాఘవేందర్‌రెడ్డిని,సంగారెడ్డి ఏ.ఆర్.సి. కార్యాలయానికి,రంగారెడ్డి ఏ.ఆర్.సి. కార్యాలయంలోనున్న షేక్ అన్వరుల్లాను,ఎస్.ఆర్.నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,మేడ్చల్-మల్కాజిగిరి (ఎబి )ఆర్.ఓ.కార్యాలయంలోనున్న పి. పరమేశ్వర్‌ను,చంపాపేట్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,మేడ్చల్-మల్కాజిగిరి (ఎంవి అండ్ ఏ) డి.ఆర్. కార్యాలయంలో పనిచేస్తున్న జి.కె. సాయినాథ్‌ను,మారెడ్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,హైదరాబాద్ డి.ఐ.జి. కార్యాలయంలోనున్న మహ్మద్ పర్ఫాజుద్దీన్ నవాజ్‌ను,రంగారెడ్డి ఏ.ఆర్.సి.కార్యాలయానికి,హైదరాబాద్ (ఎం.వి. అండ్ ఏ.) డి.ఆర్. కార్యాలయంలోనున్న వై. ముత్యాలును,ఫరూఖ్‌నగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పటన్‌చెరువు ఆర్.ఓ. కార్యాలయంలోనున్న నిలుఫా రాణిని,మల్కాజిగిరి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పటన్‌చెరువు ఆర్.ఓ. కార్యాలయంలోనున్న కె. సురేష్‌ను,ఉప్పల్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పటన్‌చెరువు ఆర్.ఒ. కార్యాలయంలోనున్న ఆర్. నాగమణిని,శంకర్‌పల్లి ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,పటన్‌చెరువు (ఎబి) ఆర్.ఓ.లో పనిచేస్తున్న మహ్మద్ గయాసుద్దీన్‌ను,బాలానగర్ ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,రంగారెడ్డి డి.ఐ.జి. కార్యాలయంలోనున్న సి. నట్‌రాజ్‌ను,హైదరాబాద్ (ఒబి)ఆర్.ఓ. కార్యాలయానికి, రంగారెడ్డి (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న ఎన్.కిషన్ ప్రసాద్‌ను,హైదరాబాద్ డి.ఐ.జి. కార్యాలయానికి బదిలీ చేశారు.

**జోన్-7 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేసి బదిలీ అయిన వివరాలు.....**

మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న పి. కృష్ణవేణిని,మహబూబ్‌నగర్ (ఒబి) ఆర్.ఓ. కార్యాలయానికి,మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలో పనిచేస్తున్న జి.వేంకటేశ్వర్లును,జడ్చర్ల ఎస్.ఆర్.ఓ. కార్యాలయానికి,జడ్చర్ల ఎస్.ఆర్.ఓ. కార్యాలయంలోనున్న ఎం. భాగ్యలక్ష్మిని,మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి,మహబూబ్‌నగర్ ఎంవి అండ్ ఏ.కార్యాలయంలోనున్న డి. కృష్ణంరాజును, మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయానికి, మహబూబ్‌నగర్ (ఎబి) ఆర్.ఓ. కార్యాలయంలోనున్న కె. ప్రకాశ్‌ను,మహబూబ్‌నగర్ ఎంవి అండ్ ఏ.కార్యాలయంకు బదిలీ అయ్యారు.

# ఈనెల 25వ తేదినుంచి ఆగస్టు,15వరకు మెదడు వాపు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం

## –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తొమ్మిది నెలలనుంచి 15సంవత్సరాలలోపు వయస్సులోగల పిల్లలందరికి మెదడు వాపు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్‌ను వంద శాతం పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జపనీస్ ఎన్సెఫలిటీస్ వ్యాక్సిన్‌పై మైనార్టీ మత పెద్దలు,ముఖ్య ప్రభాఆవశీలులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడు వాపు వ్యాధి నివారణకు జూలై,25నుంచి ఆగస్టు,15వరకు క్యాంపెయిన్ మోడ్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు,మదర్సాలు,ప్రతి అంగన్‌వాడి కేంద్రదంలో మెదడు వాపు వ్యాధి నివారణ టీకా వ్యాక్సిన్ కార్యక్రమం 100 శాతం చేపట్టాలని ఆయన చెప్పారు. జపనీస్ ఇన్ఫినిటీస్ ఎన్సెఫలిటీస్ టీకా వ్యాక్సిన్‌ను అంగన్‌వాడి కేంద్రాలు,యు.పి.హెచ్.సి.లో,బస్తీ దవాఖానాలు,కమ్యూనిటీ హాల్స్‌ల్లో 9నెలలనుంచి 15సంవత్సరాలలోపు పిల్లలకు ఈ టీకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఏ.ఎన్.ఎం. టార్గెట్ ఇవ్వాలని,డి.ఎం.అండ్ హెచ్.ఓ.ను ఆదేశించడం జరిగిందని,మైనార్టీ ప్రాంతాల్లో ముస్లీం మత పెద్దలు పూర్తిగా సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. వెంకట్,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్,జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీనివాస్,మైనార్టీ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



బొనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలోని ఓ దేవాలయంలో జరిగిన ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ఈ సందర్శంగా పైనీరు ముత్యాలమ్మ తల్లి దేవాలయ బ్రోచర్ ను దేవాలయ ప్రముఖులు ఈ సందర్భంగా ఆ విష్కరించారు.

# రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు





దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో మిషన్ భగీరథ నూతన పైప్ లైన్ ను గత కొన్ని రోజులుగా నిర్మిస్తున్నారు. దాని వల్ల రోడ్డు పూర్తిగా పాడవడం జరిగింది. గ్రామంలో ప్రతి రోజు నిత్యం కొన్ని వందల స్కూల్ బస్సులు తిరగడం ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందికి గురికావడం జరుగుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కమిషనర్, ఏఈ, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి అధికారులతో కలిసి గ్రామంలోని రోడ్లను కౌన్సిలర్లు పరిశీలించి వెంటనే నూతన రోడ్డును వేసేలా ప్రతిపాదించారు. భౌరంపేట్ లోని మల్లన్న గుడి వద్ద నుండి డిపిఎస్ స్కూల్ వరకు నూతన రోడ్డును నిర్మిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, యస్.వి.సురేందర్ రెడ్డి, మురళీ యాదవ్, పీసరి క్రిష్ణ రెడ్డి, సరుగారి జీవన్ రెడ్డి, వెంకటేష్ ముదిరాజ్, హెచ్.ఎం.డబ్లు.ఎస్ మేనేజర్ సౌమ్య, ఏఈ ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ బస్తీలో ఆలయం ముందు నిలిచిన మురుగునీరు



హిమాయత్ నగర్ ,మేనేజర్ న్యూస్ : ఆదర్శ బస్తీలోని అమ్మవారి ఆలయం ముందు నిలిచిన మురుగు నీటిని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి మంగళవారం తొలగించారు. బస్తీకి చెందిన చందు మరియు శ్రీహరిలు ముత్యాలమ్మ దేవాలయం ముందర ఎడతెరిపిలేని వర్షాలతో నిలిచిన మురుగు నీటి సమస్యను కార్పోరేటర్ దృష్టికి తెచ్చారు. కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ఆదేశాల మేరకు జి. రామన్ గౌడ్ జిహెచ్ఎంసి డి ఈ ప్రవీణ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములను పిలిపించి పరిస్థితిని వివరించారు. రానున్న బోనాల పండుగ నేపథ్యంలో అమ్మవారి దేవాలయం ముందర అపరిశుభ్ర వాతావరణము ఉంటే వేడుకలు నిర్వహించటం సాధ్యం కాదని వారికి తెలిపారు. దీంతో స్పందించిన అధికారులు కార్మికులతో కలిసి మురుగనీటిని తొలగించి అపరిశుభ్ర పరిస్థితులను చక్క దిద్దారు. ప్రతి ఏటా వర్షాకాలంలో మరుగు నీటి సమస్య పునరావృతం అవుతున్నందున దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. నూతన డ్రైనేజ్ లైన్ నిర్మాణానికి జిహెచ్ఎంసి పూనుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్కు అందించి నూతన లైన్ నిర్మించేందుకు ఏర్పాటు చేయాలని రామన్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, శ్రీహరి, నందు, అభిషేక్ ,అనిష్ ,కిరణ్ పాల్గొన్నారు

# లోన్ ఫ్రాడ్ కేసులో నలుగురు ఘరానా మోసగాళ్ళను అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃధని ఇన్‌స్టంట్ పర్సనల్ లోన్ పేరిట దేశ వ్యాప్తంగా ఎంతో మంది అమాయకులనులంచి అందినంత డబ్బులు దండుకుని తప్పించుకుని తిరుగుతున్న నలుగురు ఘరానా మోసగాళ్లను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి,కటకటాలకు పంపించారు.ఈ కేసుకు సంబంధించి డి.సి.పి. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..... బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్‌కుమార్(29),ఆకాష్‌కుమార్ (24),కుందన్‌కుమార్ (28),తెలంగాణ రాష్ట్రానికి చెందిన వెంకటేష్ మనిజ్ రాథోడ్ (21)లు కల్సి అమాయకులకు పర్సనల్ లోన్ ఇప్పిస్తాంటూ వారివద్ద ప్రొసెసింగ్ ఫీజుల పేరిట భారీగా డబ్బులు దండుకుని,వారిని నిండా ముంచివేసి,తప్పించుకుని తిరుగుతున్నారు. బహదూర్‌పురాకు చెందిన ఓ బాధితుడు ఈ ముఠా చేతిలో మోసపోవడంతో గత్యంతరం లేక, అతను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. ఈవిషయాన్ని సీరియస్‌గా తీసుకున్న నగర సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగి, బాధితులను నిండా మోసగించిన నలుగురిని అరెస్టుచేసి,వారివద్దనుంచి 11 మొబైల్ ఫోన్లు,రెండు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ ముఠా సభ్యులమీద రాష్ట్రంలో 24 ఛీటింగ్ కేసులు నమోదుకాగా, దేశ వ్యాప్తంగా 401 కేసులు నమోదు అయినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ ఘరానా ముఠాను సైబర్ క్రైమ్ ఏ.సి.పి. శివ మారుతి పర్యవేక్షణలో, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కె. మధుసూదన్‌రావు, ఎస్.ఐ. కె. సతీష్‌రెడ్డి,ఏ.ఎస్.ఐ. ఎన్.ఎస్.ఎస్.ప్రకాష్, పి.సి.లు బి. భాస్కర్,సిహెచ్. సునీల్, సంపత్‌లు పాల్గొని కేసును ఛేధించారు.

## రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రికి కాంగ్రెస్ నాయకుల సత్కారం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 23): తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ్మను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందించేలా ప్రత్యేక చొరవచూపాలని కోరుతూ మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆరోగ్యశాఖ మంత్రిని ఆయన చాంబర్‌లో కలిసి శాలువాలతో సత్కరించినట్లు ఆయన వివరించారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 23):ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని 6వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3యేండ్ల లోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ఐసిడిఎస్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు , బాలింతలకు అందించే పౌష్టికాహారంతో పాటు కేంద్రాలలో చిన్నారులకు ఆటా – పాటలతో కూడిన విద్య గురించి సూపర్‌వైజర్ పార్వతి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సెక్టార్ల సూపర్‌వైజర్లు శబరి, సరళ, తిరుమల, పద్మ, కవిత, బాలమణి, అంగన్‌వాడీ టీచర్లు తబిత, సంధ్య, రాజ్యలక్ష్మి, రజిత, నాగమణి, లక్ష్మి, స్వరూప, ఆయా కేంద్రాలకు చెందిన చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూటీఎస్ సభ్యత్వ నమోదులో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 23) : ప్రభుత్వం వెంటనే జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులను విద్యార్థులకు అనుగుణంగా రేష్నలైజేషన్ చేయాలని, బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా శాఖ సభ్యత్వ నమోదు చేసుకుందాం – సభ్యత్వ పక్షోత్సవాలను విజయవంతం చేద్దాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు జెడ్పీహెచ్ఎస్ మణికొండ, కేజీబీవీ బండ్లగూడ, గండిపేట్, జెడ్పీహెచ్ఎస్ నార్సింగి, జెడ్పీహెచ్ఎస్ హైదర్‌షాకోట్, బండ్లగూడ పాఠశాలల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ముందు ఉంచిన ఉపాధ్యాయులను డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ ఎల్లవేళలా పోరాడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మల్లేష్, నర్సింహులు, కార్యదర్శి శివరామ్, రాష్ట్ర బాధ్యులు మధుకర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కవీందర్ పాల్గొన్నారు.

## తెలంగాణపై కేంద్రం మొండి వైఖరి వీడాలి

**- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ అన్యాయం - మండల యూత్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్**

చేవెళ్ల, మేజర్ న్యూస్ (జూలై 23)కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు భారీగా నిధులు కేటాయిస్తుందని గంపెడు ఆశలు పెట్టుకుంటే చివరికి మొండి చేయి చూపించిందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల యూత్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రూ. 48 లక్షలు 21 వేల కోట్లతో కేంద్రం ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేసిందని మండిపడ్డారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణపై వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమన్నారు. ఆర్థిక మంత్రి 2 గంటల ప్రసంగంలో కనీసం తెలంగాణ అనే పదం కూడా ఎత్తకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణకు ఒక్క జాతీయ ప్రాజెక్ట్ కూడా ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణపై కేంద్రం ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపించిందన్నారు.